# ధర్మఘంటి

జాతీయ తెలుగు దినపత్రిక

TELTEL/2012/47103

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 276 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | శుక్రవారం 2 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 1

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar


### మూడేళ్ల కనిష్టానికి రష్యా ముడి చమురు దిగుమతులు

రష్యాకు చెందిన సంస్థలపై అమెరికా తాజా ఆంక్షల నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ నెలలో ఆ దేశం నుంచి చమురు దిగుమతులు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ ప్రకారం, భారత్‌లోకి రష్యా ముడి చమురు దిగుమతులు డిసెంబర్‌లో రోజుకు దాదాపు 1.2 మిలియన్(12 లక్షల) బ్యారెల్లకు (బీపీడీ) తగ్గుతాయని అంచనా.

### తగ్గిన ఎటిఎంలు

బ్యాంక్‌లు ఎటిఎం కేంద్రాల సంఖ్యను కుదిస్తోన్నాయి. రిజర్వు బ్యాంక్ సమాచారం మేరకు.. ఆర్థిక సంవత్సరం 2024-25లో బ్యాంక్‌లు శాఖలను పెంచుకోగా.. మరోవైపు ఎటిఎం కేంద్రాలను మాత్రంగా తగ్గించుకున్నాయి. 2025 మార్చి 31 నాటికి దేశవ్యా ప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల ఎటిఎంలు 2,51,057కి తగ్గాయి. అంతక్రితం ఏడాది 2,53,417గా ఉన్నాయి. పలు ప్రభుత్వరంగ బ్యాంకులు విలీనం కావడంతో వీటి సంఖ్య తగ్గిపోయాయని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.




# త్వరలో కొత్త బాస్?

ఫ్యూచర్ సిటీలోనే కమిషనరేట్..

మూడు జోన్లు, 22 ఠాణాలతో దీని స్వరూపం


30 40 ఎకరాల స్థలాన్వేషణలో యంత్రాంగం

నాలుగు నెలల తర్వాత ఫ్యూచర్‌కు కొత్త పోలీసు బాస్?




**హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను పునర్ వ్యవస్థీకరించడంతో రాజధానిలో శాంతి భద్రతలను కాపాడటం, పోలీసింగ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చడం, సమర్థమైన పర్యవేక్షణ అనివార్యమైన నేపథ్యంలో గ్రేటర్ పోలీసు విభాగాన్ని కూడా పునర్విభజించారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్లు ఉండగా.. కొత్తగా ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు. సైబరాబాద్, రాచకొండలోని పలు శాంతి భద్రతలు, ట్రాఫిక్ జోన్లను వేరు చేసి.. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు బదలాయించారు. దీంతో ప్రస్తుతం ఈ కొత్త కమిషనరేట్ పరిధిలో శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం లా అండ్ ఆర్డర్ జోన్ల పరిధిలోని 22 ఠాణాలు, మాదాపూర్, ఎల్బీనగర్ ట్రాఫిక్ జోన్ల పరిధిలోని నాలుగు పీఎస్‌లతో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ స్వరూపం ఉంటుంది. ప్రస్తుతం రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్ - మిగతా3లో



### ఆపరేషన్ సిందూర్‌తో డీఆర్డీవో ఆయుధాల సత్తా ఏంటో అందరికీ తెలిసింది

- డీఆర్డీవో 68వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ సిందూర్‌లో డీఆర్డీవో ఆయుధ వ్యవస్థలది కీలక పాత్ర అని ప్రశంస
- 'సుదర్శన చక్ర' రూపకల్పన బాధ్యత డీఆర్డీవోదేనని వెల్లడి
- రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్‌ను సంస్థ బలోపేతం చేస్తోందని వ్యాఖ్య
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహించాలని సూచన

## బీఆర్ఎస్ మనుగడ కోసమే

# కేసీఆర్ జల వివాదం

- జల వివాదం ద్వారా లబ్ధి పొందాలని కేసీఆర్ ప్రయత్నం: సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు
- తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు
- కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది.
- తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు
- నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి.



**హైదరాబాద్**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. "ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని - మిగతా3లో



### క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప..

### రెండేళ్లలో తిరోగమనం

# వైపు రాష్ట్రం

**హైదరాబాద్**

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. - మిగతా3లో



### ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త... వాహనదారులకు భారీ ఊరట

- కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్ఏఐ
- ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు
- ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ
- యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్
- ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత

### అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్

- తొలి రైలు పరుగులు పెట్టేది ఈ రూట్‌లోనే..!
- గువాహటి-కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు
- త్వరలోనే జెండా ఊపి ప్రారంభించనున్న ప్రధాని మోదీ
- మొత్తం 16 కోచ్‌లు.. 823 మంది ప్రయాణించేలా ఏర్పాట్లు
- 3 ఏసీ టికెట్ ధర సుమారు రూ. 2,300గా నిర్ణయం



## రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం...

# డిసెంబరులో భారీ వసూళ్లు




- 2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు
- 2024 డిసెంబరుతో పోలిస్తే 6.1 శాతం వృద్ధి నమోదు
- పన్ను రేట్ల తగ్గింపు ఉన్నప్పటికీ పెరిగిన వసూళ్లు
- ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానం

## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు

### ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ



**హైదరాబాద్**

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై - మిగతా3లో

ధర్మఘంట

## సంపాదకీయం

# వడివడిగా టాప్ 3 అడుగులు

భారత్ 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. 8.2 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందిన భారత్.. 2030 నాటికి జర్మనీని సైతం వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ వినియోగం, ప్రభుత్వ సంస్కరణలే ఈ చారిత్రక విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని నిపుణులు చెబుతున్నారు.ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంపై భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. తన అద్భుతమైన వృద్ధి పథంతో జపాన్‌ను వెనక్కి నెట్టి.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేస్తూ.. దేశ ఆర్థిక బలం 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు అమెరికా, చైనా, జర్మనీ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు.. మూడో స్థానంలో ఉన్న జర్మనీని వెనక్కి నెట్టేందుకు భారత్ ఉవ్విళ్లూరుతోంది.ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా అగ్ర స్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో చైనా ఉంది. తాజాగా జపాన్‌ను అధిగమించిన భారత్ నాలుగో స్థానానికి చేరుకుని.. ఇక మూడో స్థానంలో ఉన్న జర్మనీకి గట్టి పోటీనిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం అద్భుతమైన వృద్ధిని సాధించింది. అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ.. దేశీయంగా ప్రైవేట్ వినియోగం భారీగా పెరగడం, పటిష్టమైన ఆర్థిక సంస్కరణల వల్ల ఈ విజయం సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఇదే వేగాన్ని కొనసాగిస్తే.. రాబోయే 2.5 నుంచి 3 ఏళ్లలోనే జర్మనీని వెనక్కి నెట్టి.. 2030 నాటికి 7.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్, మూడీస్ కూడా భారత ఆర్థిక వృద్ధిపై ప్రశంసలు కురిపించాయి.ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం, నిరుద్యోగిత శాతం తగ్గడం, ఎగుమతులు భారీగా పెరగడం వంటి అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయి. రాబోయే నాలుగేళ్లలో అంటే 2030 నాటికి భారత్ 7.3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమీగా ఎదుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వేగవంతమైన పురోగతి అమెరికా, చైనా వంటి దేశాల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. భారత్ జీడీపీ పెరుగుదల రేటు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండటం ఈ మార్పుకు కారణం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను 'స్థిరంగా లేని' డెడ్ ఎకానమీ అని విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలకు మన దేశంలోని విపక్ష నేతలు వంత పాడారు. అయిత ఎవరేమన్నా.. దేశ ఆర్థిక పురోగతి మాత్రం ఆగడం లేదు. వేగంగా దూసుకుపోతోంది.భారత ఆర్థిక బలోపేతాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో అమెరికా అధిక టారిఫ్‌లు విధించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో పెరిగిన ఉద్రిక్తతలకు సూచిక. చైనా కూడా అంతర్గత సమస్యలు, సరిహద్దు విషయాల్లో భారత్‌ను రెచ్చగొడుతోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను ఉత్తేజపరచడం ఈ వ్యూహంలో భాగమే.భారత ప్రభుత్వం రక్షణ, ఆర్థిక రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెంచుతోంది. స్వయం సమృద్ధి, ఆధునికీకరణ కార్యక్రమాలు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచ శక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. భారత్ పొరుగు దేశాల్లో ప్రభావం పెంచుకునేందుకు కృషి చేస్తున్నారు.అమెరికా, చైనా భారత ఆర్థిక ఆవిష్కరణలను సహించలేకపోతున్నాయి. పొరుగు దేశాలపై పన్నులు, రాజకీయ ఒత్తిడి ద్వారా భారత్‌ను అడ్డుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నా యి. అయినప్పటికీ భారత్ అడుగులు ఆపకుండా ముందుకు సాగుతోంది. 2030 నాటి మూడో స్థానం ఈ పోరాటంలో విజయానికి చిహ్నం.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో.. దేశ స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి ఎగువ మధ్య ఆదాయ దేశంగా ఎదగాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో బలమైన నిర్మాణాత్మక సంస్కరణలు, సామాజిక పురోగతి దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఇక భారత్ ఇకపై కేవలం విదేశీ సహాయం పొందే దేశం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా అవతరించింది. అనేక దేశాలకు ఆర్థిక సహాయం, రుణాలను అందిస్తోంది. బడ్జెట్ గణాంకాల ప్రకారం.. భారత్ నుండి అత్యధిక ఆర్థిక సహాయం పొందిన దేశం భూటాన్. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భూటాన్ దాదాపు రూ.2,068.56 కోట్ల సహాయం పొందింది. అయితే ఈ మొత్తం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువ. 2023-24లో భూటాన్ కోసం సవరించిన సంఖ్య రూ.2,398.97 కోట్లు. భూటాన్ తర్వాత నేపాల్, మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలు భారతదేశం సహాయ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి.భూటాన్‌కు రూ.2,068.56 కోట్లు, నేపాల్‌కు రూ.700 కోట్లు, మాల్దీవులకు రూ.400 కోట్లు ఇచ్చింది. అదనంగా మారిషస్‌కు రూ.370 కోట్లు, మయన్మార్‌కు రూ.250 కోట్లు, శ్రీలంకకు రూ.245 కోట్లు కేటాయించారు. ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికన్ దేశాలు రూ.200 కోట్లు అందుకోగా, బంగ్లాదేశ్ రూ.120 కోట్లు, సీషెల్స్ రూ.400 కోట్లు, లాటిన్ అమెరికన్ దేశాలు రూ.300 కోట్లు అందుకుంటాయి.మనం అనేక దేశాలకు రుణాలు ఇవ్వడంతో పాటు ఇతర దేశాల నుంచి మనం కూడా రుణాలు తీసుకుంటున్నాం. మార్చి 2020 చివరి నాటికి భారతదేశం బాహ్య రుణం దాదాపు రూ.558.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ప్రధానంగా వాణిజ్య రుణాలు, డిపాజిట్ల నుండి పెద్ద మొత్తంలో సహకారం కారణంగా ఉంది. కోవిడ్ మహమ్మారి సమయంలో భారతదేశం ఓటఇ రంగం,

# స్వార్థమే పరమార్థం కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం



ఏటా నూతన సంవత్సర తొలి దినాన్ని, ఐక్య రాజ్య సమితి మిలీనియం డే గా, గ్లోబల్ ఫ్యామిలీ డే గా జరుపు కుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 01న ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది ప్రపంచ కుటుంబ దినోత్స వాన్ని జరుపు కుంటారు. కుటుంబాలకు సంబంధించిన సమస్యలపై అవగాహన పెంపొందించడానికి, కుటుంబాలను ప్రభావితం చేసే సామాజిక, ఆర్థిక మరియు జనాభా ప్రక్రియల జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఈ రోజు ఒక ఉపకరిస్తుంది. కుటుంబాలు ఒక దేశం నుండి మరొక దేశానికి, అలాగే ప్రతి జాతీయ సమాజంలో విభిన్న రూపాలు, లక్షణాలను కలిగి ఉంటాయి. కుటుంబాలు వ్యక్తిగత ప్రాధాన్య తలు, సామాజిక పరిస్థితుల వైవిధ్యాన్ని తెలియ జేస్తాయి. భూమిపై ఒక గ్లోబల్ కుటుంబం అంటే వసుదైక కుటుంబంగా అందరూ శాంతి, సామరస్యంతో జీవించాలనే ఆలోచనను ప్రోత్సహించమే ఈ వంబర్ 1997లో, ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ కొత్త సహస్రాబ్ది మొదటి సంవత్సరం (2000) ప్రపంచ పిల్లల కోసం శాంతి మరియు అహింస సంస్కృతి కోసం అంతర్జాతీయ దశాబ్దాన్ని ప్రారంభించాలని ఒక ప్రకటన చేసింది. ఆ సందర్భంగా "శాంతి యొక్క ఒక రోజు"గా ప్రకటించ బడింది. అలా గ్లోబల్ ఫ్యామిలీ డేతో పాటు, జనవరి 01ని ప్రపంచ శాంతి దినోత్సవంగా కూడా పాటిస్తారు. కుటుంబం అంటే ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్న వారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. భారతీయ సంస్కృతికి, సంప్రదా యాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరిక ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది. రక్త సంబం ధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు ఇమిడి ఉన్నాయి. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగా యనడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అంద రిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదం డ్రులు, అత్తమామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మర దళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్ర తో కళకళలాడే ఉమ్మడి కుటుం బాలు సిరి సంపదల నిల యాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్న పుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుం బాలు వారివే అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించి నప్పటికీ వంశవృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకో వడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించు కునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు, రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో కేవలం ఫోన్ లోనో, మొబైల్లోనో యోగక్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టిల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశ యోక్తి కాదు. అనేక కుటుంబాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించు కునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసు కోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహా లిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసు లోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కని పించే దృశ్యం. కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖ శాంతులు నెలకొల్పడం కోసం స్వచ్ఛంద సంస్థలు కూడా కృషి చేయాల్సి ఉంది.

# నూతన సంవత్సరాది పూర్వాపరాలు

ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో సంవత్సరాది పండగను వివిధ దినాలలో జరుపుకుంటారు. ఇలా జరుపుకోవడానికి కారణం సంవత్సర పరిగణన వేరువేరు మాసాలలో జరగడమే. ప్రపంచంలో అత్యధికులు ఆచరించేది ప్రస్తుత గ్రెగేరియన్ క్యాలెండర్ క్రీ.శ.1582లో రూపొందించినది. జనవరి 1వ తేదీన నూతన సంవత్సర తొలి రోజును పండగలా జరుపుకోవడం సాపేక్షంగా కొత్త దృగ్విషయం. క్రీ.పూ.2000లో వసంత సమరాత్రి సమయాన మార్చి మధ్య కాలంలో మెసపొటేమియాలో నూతన సంవత్సర ఉత్సవాలు తొలి నాళ్ళలో జరుపుకునే వారు. అలాగే వివిధ ప్రాంతాలలో రుతు సంబంధంగా ప్రాచీనులు విభిన్న రోజులలో సంవత్సరాదిని పాటించేవారు. ఈజిప్టియన్లు, ఫొయెనిషియన్లు, పర్షియన్లు సమరాత్రి ప్రారంభం, గ్రీకులు శీతకాల ఆయనాంత సమయాన జరుపుకునే వారు. పూర్వపు రోమన్లు మార్చి నెల 1వ తేదీని కొత్త సంవత్సర ఆరంభ దినంగా నియమం పెట్టుకున్నారు. ఆనాటి క్యాలెండర్ మార్చితో ప్రారంభమై 10నెలలతో కూడి ఉండేది. లాటిన్ లో "సెప్టెం" అనగా ఏడు అని, "అక్టో" అనగా ఎనిమిది అని "నొవం" అనగా తొమ్మిది అని, "దశం" అనగా పది అని అర్థం. క్రీ.పూ.153లో ప్రప్రథమంగా జనవరి 1న నూతన సంవత్సర తొలి రోజుగా పరిగణించారు. వాస్తవానికి క్రీ.పూ.700 వరకు జనవరి మాసం ఉనికే లేదు. రోమ్ రెండవ రాజైన నుర్మా పొంటిలియస్ జనవరి, ఫిబ్రవరి మాసాలను జత చేయడం జరిగింది. రోమ్ సామ్రాజ్యంలో పౌర యుద్ధం చోటు చేసుకుని, గణతంత్ర రాజ్యంలో ఇరువురు ఉన్నతాధికారులైన అమాత్యులు కొత్తగా ఎన్నికైన సందర్భాన వారి పదవీ కాలాన్ని ఏడాదిగా నిర్ణయించారు. ఆ సందర్భంగా మార్చి నుండి జన వరికి తొలి రోజును మార్చినా, అది ఖచ్చితంగా పాటించ బడలేదు. అప్పటికీ మార్చి 1ననే కొత్త సంవత్సర వేడుకలు జరిగేవి. క్రీ.పూ.46లో జూలియస్ సీజర్ ప్రాచీన చాంద్రమానాధారిత రోమన్ క్యాలెండర్ ను మెరుగు పరిచి, సౌర మాన ఆధారిత నూతన క్యాలెండర్ ను పరిచయం చేయగా, సదరు క్యాలెండర్ జనవరి 1ననే కొత్త సంవత్సర ప్రారంభ దినంగా పరిగణింప చేయగా, అది క్రమేణ నిలకడగా పాటించ బడింది. మధ్యయుగాన ఐరోపాలో నూతర వత్సర సంబరాలు అన్యమత సంబంధమైనవిగా భావించ బడగా, క్రీ.శ.567లో జనవరి 1వ తేదీన నూతన సంవత్సర ప్రారంభ దినాన్ని పాల కులచే రద్దు చేయబడింది. మధ్యయుగ క్రైస్తవులు ఐరోపాలో చాలా వరకు కొత్త సంవత్సర దిన వేడుకలను జీసస్ జన్మదిన సందర్భంగా డిసెంబర్ 25న, మార్చి 1న, మార్చి 25న, ఈస్టర్ సందర్భంగా పాటించేవారు. 1582వ సంవత్సరంలో సంస్కరింపబడి, పునరుద్ధరింప బడిన గ్రెగేరియన్ క్యాలెండర్ జనవరి 1వ తేదీని ప్రకటింపగా, వెనువెంటనే చాలా వరకు క్యాథలిక్ దేశాలు స్వీకరించాయి. తర్వాత క్రమంగా ప్రొటెస్టెంట్ దేశాలు కూడా స్వీకరించాయి. అయితే 1752 వరకు బ్రిటిషర్లు స్వీకరించలేదు. అప్పటికీ బ్రిటిష్ సామ్రాజ్యం, వారి అమెరికన్ కాలనీలు మార్చి మాసంలోనే నూతన సంవత్స వేడుకలు జరుపుకునే వారు. 1752 తర్వాత బ్రిటిష్ రాచరిక పాలకులు తమ ఆధీనంలోని దేశాలన్నింటిలో జన వరి 1వ తేదీని నూతన సంవత్సర తొలి రోజుగా ఆచరించే చర్యలు గైకొన్నారు. మొట్టమొదటి సారిగా గ్రెగేరియన్ క్యాలెండర్ కు, జూలియస్ సీజర్ క్యాలెండర్ కు గల రోజుల వ్యత్యాసాన్ని సవరించి, 1582 అక్టోబర్ మాసంలో 5 నుండి 14వ తేదీలను ఇటలీ, పోర్చుగల్, స్పెయిన్, పోలండ్ దేశాలలో లేకుండా చేసి, 4తర్వాత 15ను మార్చడం జరిగింది. 1752 సెప్టెంబరులో 3నుండి 13 తేదీలు తొలగించి, 11రోజులను లేకుండా సరి చేశారు.. జనవరి 7 ఈజిప్టియన్లు, 11న ఓల్డ్ స్కాటిష్, 14న ఈస్ట్రన్ ఆర్థడాక్స్, 21న కొరియన్లు, మార్చి 1న రోమన్లు, ఏప్రిల్ 13,14ను (బైసాకి) నానక్ సాహి క్యాలెండర్ ఆధారంగా సిక్కులు, ఉగాదిని తెలుగువారు, ఏప్రిల్ 14ను అగ్నేయాసియా దేశాలు, ఏప్రిల్ మొదటి వారంలో పౌర్ణమిని బౌద్ధులు, మొహర్రం నెల మొదటి రోజు ఇస్లాం, జూన్ 21ని ఏనిషియెంట్ గ్రీక్, జూలై 8ని ఆర్మేనియన్, ఆగస్టు 8ని మళయాళీలు, 23ను జొరాష్ట్రియన్, సెప్టెంబర్ 1ని రష్యన్ ఆర్తడాక్స్ క్రిస్టియన్, 11ను ఇథియోపియన్, అక్టోబర్ 3ను మొరాకో, నవంబర్ లో దీపావళిని జైనులు, డిసెంబర్ లో సిక్కిం న్యూ ఇయర్ డేగా పాటించడం అనవాయితీ.

## నేతన్న నెత్తిపై జీఎస్టీ బండ

మోదీ ప్రభుత్వ విధానాలు బడా కార్పోరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉంటున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. టెక్స్‌టైల్ రంగమే ఇందుకు ఉదాహరణ. వస్త్రోత్పత్తిలో చిన్న పరిశ్రమలకూ అదే 5శాతం జీఎస్టీ వసూలు చేయడం వల్ల బడా కార్పోరేట్ కంపెనీలతో పోటీ పడలేక పోతున్నారు నేతన్నలు. దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తిలో టెక్స్‌టైల్ రంగం13 శాతం వాటా కలిగి ఉంది. ఇందులో 45 మిలీయన్లకు పైగా గ్రామీణ కార్మికులు ఉపాధి పొందుతున్నారు. సగానికి పైగా ఎంఎస్ఎంఈలపై అధార పడి పొట్టబోసుకుంటున్న వారే ఉన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో బడా కార్పోరేట్ సంస్థలూ మన దేశంలో వస్త్రోత్పత్తులు కొనసాగిస్తున్నాయి. వాటితో పేద, మధ్య తరహా చేనేత, పవర్ లూమ్ పరిశ్రమలు పోటీ పడలేక చితికిల పడుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా టెక్స్‌టైల్ ద్వారా జీఎస్టీ రూపేణా 22 లక్షల కోట్లు వసూలు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. కేంద్రానికి వచ్చిన ఆదాయంలో చిన్న, మధ్యతరహా వస్త్ర పరిశ్రమలకు అందిస్తోన్న ప్రోత్సాహకాలు ఎక్కడా కనబడడం లేదు. ఒకవైపు 5శాతం జీఎస్టీ వసూలు చేయడం.. మరోవైపు కార్పోరేట్ సంస్థ ఉత్పత్తులతో పోటీ పడలేక నేతన్నలు చితికి పోతున్నారు. చేనేత సహకార సంఘాలు, కార్మికులకు ఇన్సెంటీవ్స్, మార్కెట్ పోటీని తట్టుకునేలా శిక్షణ, ఎగ్జిబిషన్స్ లాంటివి ఏర్పాటు చేయడం లేదు. దీనివల్ల చారిత్రాత్మక చేనేత కుటీర పరిశ్రమ కుదేలౌతోంది. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే మూడో స్థానంలో ఉంది తెలంగాణ. గుజరాత్, మహారాష్ట్ర తరువాత తెలంగాణాలోనే పత్తి ఎక్కువ ఉత్పత్తి అవుతోంది. అయినప్పటికీ ఇక్కడ ఆ స్థాయిలో స్పిన్నింగ్ మిల్లులు లేవు. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న పత్తిలో కేవడం 20 శాతం మాత్రమే స్థానిక జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులకు వెళ్తోంది. సిరిసిల్ల, అంతర్గాం, సిర్‌పూర్ కాగజ్‌నగర్..లాంటి ప్రాంతాల్లో ఎంతో నాణ్యమైన నూలు అందించిన స్పిన్నింగ్ మిల్లులు మూత పడడం పరిశ్రమ తిరోగమనానికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఇక్కడి పత్తి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తోంది. డిమాండ్ లేక పత్తి ధర పడిపోవడంతో ఇటు రైతులు నష్టపోతుండగా.. సంబంధిత పరిశ్రమలు ఏర్పడక తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలూ కరువయ్యాయి. తెలంగాణలో యేటా సుమారు 65 బిలియన్ మీటర్ల వస్త్రోత్తి జరుగుతోంది. ప్రధానంగా చేనేత, పవర్ లూమ్ పరిశ్రమ ద్వారా వస్త్రాలు ఉత్పత్తి అవుతున్నాయి.

ధర్మఘంట

# బీఆర్ఎస్ మనుగడ కోసమే కేసీఆర్ జల వివాదం

-మొదటిపేజీ తరువాయి

నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

**బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు..**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు.

**పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమీషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానంపలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని సీఎం అన్నారు.

# క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప.. రెండేళ్లలో తిరోగమనం వైపు రాష్ట్రం

-మొదటిపేజీ తరువాయి



గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు.

**ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరు..**

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు.

జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి "ఇది నా జెండా"అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు.

**తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం మాత్రం శాశ్వతం..**

2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు.

ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.

ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# తేలని పంచాయితీ



**హైదరాబాద్ :** గ్రేటర్ రూపు మారింది. ఔటర్ వరకు విస్తరించింది. 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనంతో?మహానగర విస్తీర్ణం పెద్దగా అయిపోయింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిపోతుంది. అయితే విలీనం తర్వాత గ్రేటర్‌ను మూడు ముక్కలు చేస్తారన్న టాక్ నడిచింది. కానీ గతంలో 150 వార్డులు ఉంటే..ఇప్పుడు 3 వందల వార్డులకు పెంచి ఆ చర్చను వెనక్కి నెట్టింది సర్కార్.డీలిమిటేషన్‌పై పొలిటికల్ పార్టీలు కస్సుబుస్సుమంటుండగానే..జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు అంటూ పోస్టింగ్‌లు ఇచ్చేసింది. అధికారులు కూడా ఎవరికి వారు పైరవీలు, లాబీయింగ్‌లు చేసి కోరుకున్న చోట పోస్టింగ్ తెచ్చుకున్నారు. అయినా విషయంలో ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టత రావడం లేదు. గ్రేటర్ మొత్తాన్ని ఒకే మున్సిపల్ కార్పొరేషన్ కింద ఉంచుతారా లేక వంద వార్డులకు ఒక కార్పొరేషన్ కింద మూడు ముక్కలు చేస్తారా అన్నది ఇప్పటికీ డౌట్‌గానే ఉంది.విలీనం, విభజనపై గందరగోళం నడుస్తూ ఉండగానే..పోస్టింగులు, ఆఫీసులు..అంటూ అన్నీ చక్కబెట్టే ప్రయత్నం చేస్తోంది రేవంత్ సర్కార్. విలీనం, వార్డుల విభజన లెక్కేంటనేదానిపై విపక్ష పార్టీలకు క్లారిటీ వచ్చేలోపే సర్కార్ డెసిషన్స్ షాకింగ్ మారాయి. కలెక్టర్లు, వివిధ శాఖలకు బాస్‌లుగా పనిచేసిన అధికారులను కమిషనర్ కింద పోస్టింగ్ వేశారు. కొంతమందిని పూర్తిగా డిప్యూటీ కమిషనర్ పోస్ట్ నుంచి తొలగించి జాయింట్ కమిషనర్లుగా నియమించి చర్చకు దారితీశారు బల్దియా బాస్.ఈ పోస్టింగ్‌లల్లో అవినీతి ఆరోపణలు వస్తున్నాయ్. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోగా..అదే హోదాలో కంటిన్యూ చేయడం విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇలా సర్కిల్స్, వార్డులు, జోనల్స్..అధికారుల పరిధిలు ఎన్నో సమస్యలున్నా..సర్కార్ మాత్రం స్పీడ్‌గా డెసిషన్స్ తీసుకోవడం వెనక ప్లానేంటన్నది హాట్ టాపిక్ అవుతోంది. గ్రేటర్‌లో విలీనం, విభజన విషయంలో ఇప్పటికీ చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని..అవేమి పట్టించుకోకుండా సర్కార్ ముందుకెళ్తుందని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అయినా ఐ డోంట్ కేర్ అంటున్నారు సీఎం రేవంత్. అయితేవిషయంలో రేవంత్ దూకుడు నిర్ణయాల వెనక పెద్ద స్కెచ్చే ఉందంటున్నారు.ఫిబ్రవరిలో పాలక వర్గం గడువు ముగుస్తుంది. దీంతో జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు పెట్టి గ్రేటర్‌లో పాగా వేయాలని రేవంత్ ప్లాన్ అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందు. ఎలక్షన్స్ పెట్టి తీరాలని భావిస్తున్నారట. జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలంటే అంతా లోపే మొత్తం సెట్ చేయాలని డిసైడ్ అయ్యారట.అందుకే విపక్షాలు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా..లాస్ట్‌కు కొందరు కోర్టుకు వెళ్లినా అన్ని అడ్డంకులను దాటి వార్డుల విభజన..సర్కిల్స్, జోన్ల వారీగా అధికారులకు పోస్టింగ్ వంటి కీలక డెసిషన్స్ తీసుకున్నారని అంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా ఓ క్లారిటీకి వచ్చారట. బీసీ కోటా అంశం కోర్టులో ఉండటంతో చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి..పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారట.జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ పెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. మార్చిలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ఉండటంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని భావిస్తున్నారట. గ్రేటర్‌పై రేవంత్ వ్యూహం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

## త్వరలో కొత్త బాస్?

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తాత్కాలిక కాలం పాటు ఇక్కడి నుంచే కమిషనరేట్ కార్యకలాపాలు సాగించనుంది. త్వరలోనే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పరిధిలో కమిషనరేట్‌కు స్థలం కేటాయించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే 30 40 ఎకరాల స్థలం కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

**కొత్త కమిషనరేట్ ఎందుకంటే?**

ఔటర్ రింగ్ రోడ్ వరకూ జీహెచ్ఎంసీ విస్తరణ తర్వాత గ్రేటర్ పరిధి పెరిగిపోయింది. దీనికి తోడు ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరం అవసరమని భావించింది. ఈ నేపథ్యంలో శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారి మధ్యలో ముచ్చర్ల ప్రాంతంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించింది. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు పలు బహుళ జాతి సంస్థలతో ఒప్పందం చేసుకుంది. దీంతో అంతర్జాతీయ పెట్టుబడులు, కంపెనీలకు శాంతిభద్రతలు, పెట్టుబడులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో కొత్తగా ఫ్యూచర్ సిటీ పరిధి వరకు పోలీసు కమిషనరేట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే సైబరాబాద్, రాచకొండలోని పలు ప్రాంతాలను వేరు చేసి కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు.

**34 నెలల్లో కొత్త సీపీ..**

ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్‌కు తొలి కమిషనర్‌గా జి.స్యుదీర్‌బాబును నియమించింది. ఇప్పటివరకు రాచకొండ కమిషనర్‌గా ఉన్న ఈయన ప్రభుత్వ పెద్దలకు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన భారత్ ఫ్యూచర్ సిటీకి పోలీసు బాస్‌గా నియమించారనే ప్రచారం జరుగుతోంది. మరో 34 నెలల్లో సుధీర్ బాబు పదవీకాలం ముగియనుంది. దీంతో ఫ్యూచర్ సిటీకి కొత్త పోలీసు బాస్ నియామకం అనివార్యం. ఒకవేళ రిటైర్మెంట్ తర్వాత కూడా స్యుదీర్ బాబునే కమిషనర్‌గా కొనసాగిస్తే.. పదవీ విరమణ తర్వాత కూడా పోలీసు కమిషనర్‌గా కొనసాగిన తొలి కమిషనర్‌గా సుధీర్ బాబు రికార్డ్ సృష్టించినట్లవుతుందనే ప్రచారం జరుగుతోంది.

**ఠాణాలివీ**

జోన్లు (3): శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం

డివిజన్లు (6): శంషాబాద్, షాద్‌నగర్, చేవెళ్ల, నార్సింగి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం

ఠాణాలు (22): కొత్తూరు, నందిగామ, ఆమన్‌గల్, తలకొండపల్లి, కడ్తాల్, శంషాబాద్/పెద్దషాపూర్, షాద్‌నగర్ టౌన్, కేశంపేట, కొందుర్గ్, చౌదరిగూడెం, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్, మోకిల, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ, కందుకూరు, మహేశ్వరం, మాడ్గుల

**త్వరలోనే కొత్త ట్రాఫిక్ ఠాణాలు..**

ప్రస్తుతానికి మాదాపూర్ ట్రాఫిక్ జోన్ నుంచి షాద్‌నగర్, చేవెళ్ల పీఎస్‌లను, ఎల్బీనగర్ ట్రాఫిక్ జోన్ నుంచి ఇబ్రహీంపట్నం, మహేశ్వరం పీఎస్‌లను వేరు చేసి మొత్తం నాలుగు ఠాణాలతో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. అయితే త్వరలోనే కందుకూరు, కడ్తాల్, మాడ్గుల, ఆమన్‌గల్ వంటి పలు ట్రాఫిక్ పీఎస్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు.

## బీఆర్ఎస్ మనుగడ కోసమే కేసీఆర్ జల వివాదం

-మొదటిపేజీ తరువాయి

నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది.

**బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు..**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్ధాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు" అని సీఎం విమర్శించారు.

**పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ ఏడేళ్ల వరకు సమర్పించలేదు..**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమీషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానంపలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం" అని సీఎం అన్నారు.

## రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు: ఉత్తమ్

-మొదటిపేజీ తరువాయి



త్తమ్ వివరణ ఇచ్చారు. "పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోంది" అని ఉత్తమ్ మండిపడ్డారు.

ధర్మఘంట

# పాకిస్తాన్ కు వ్యతిరేకంగా
# భారత్ బిగ్ స్కెచ్

**న్యూఢిల్లీ :** భారత్?ఒమాన్ మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు చరిత్రలో లోతుగా పాతుకుపోయాయి. చత్రపతి శివాజీ నుంచి గ్రాండ్ ముఫ్తీ వరకు సత్సంబంధాలు, మస్కట్‌లో భారతీయ వ్యాపారుల స్థిరపడడం ఈ బంధాల చిహ్నాలు. ఇటీవల డిసెంబర్ 29న ప్రారంభమైన కౌండిన్య షిప్ యాత్ర ప్రాచీన నావికా మార్గాలను పునరుద్ధరించి ఈ వారసత్వాన్ని గుర్తు చేసింది.ఇదిలా ఉంటే ప్రధాని మోదీ ఇటీవల ఒమాన్‌లో పర్యటించారు. భారత ఎగుమతులపై సుంకాలు లేకుండా ఒప్పందం చేసుకున్నారు. ఇంధన రంగం, పర్యాటకం, ప్రబల సాంకేతికతలపై 4 బిలియన్ డాలర్ల ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలు రెండు దేశాల మధ్య వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తూ భారత ఆర్థిక ప్రభావాన్ని పెంచుతాయి.ఒమాన్ సుల్తాన్ అనుమతితో డుకం ఎయిర్‌బేస్, డకం పోర్టులో భారత నౌకాదళానికి ప్రవేశం లభించింది. హిందూ మహాసముద్రంలోకి ఆఫ్ ఆర్మోజ్ జలసంధి సమీపంలో ఉన్న ఈ స్థావరం యుద్ధనౌకల రిపేర్లు, ఇంధన పునరునామి అవకాశాలను అందిస్తుంది. పడవల రాకపోకలపై నిఘా పెట్టే సామర్థ్యం భారత్‌కు కీలక ప్రయోజనం.చిబూటీలోని భారత స్థావరంతోపాటు డుకం ఆధారం చైనా, అమెరికా నౌకలపై పరిశీలన అవకాశాన్ని కల్పిస్తుంది. పాకిస్తాన్ గ్వాదర్ పోర్టు, ఇరాన్ చాబహార్ పోర్టులకు సమీపంలో ఉండటం వల్ల అచేబియా జలాల్లో శత్రు కదలికలు గమనించవచ్చు. డుకం?చాబహార్ సమీకరణం ప్రాంతీయ ఆధిపత్యానికి బలమైన స్థాపన.ఒమాన్‌తో భారత్ సైనిక వ్యాసాలు ఏటా




జరుగుతాయి. 'నసీముల్ బహార్' పేరిట నౌకా దళాలు, ఈస్టర్న్ బ్రిడ్జి వద్ద వాయుసేనలు, భూసైన్యాల మధ్య శిక్షణలు ప్రాంతీయ భద్రతకు బలం చేకూరుస్తాయి. రస్సెల్ హగ్‌లోని సిగ్నలింగ్ పోస్ట్ ఆఫ్ ఆర్మోజ్ ద్వారా 30% ప్రపంచ ఆయిల్ రవాణాపై నియంత్రణ పొందవచ్చు.పాక్‌కు డుకం ఒప్పందం తీవ్ర దెబ్బ. అరబియా సముద్రంలో భారత పటిష్ఠం పెరగడం వల్ల గ్వాదర్ ప్రభావం తగ్గుతుంది. ఒమాన్‌తో భారత్‌కు ఉన్న చారిత్రక విశ్వాసం ప్రాంతీయ రాజకీయాల్లో కొత్త సమతుల్యతను తీసుకొస్తుంది.

# రాజకీయాల్లో చిత్ర విచిత్రమైన ఘటనలు

**ముంబై :** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర రాజకీయాల్లో చిత్ర విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల కోసం బీజేపీకి షాకిస్తూ శరద్ పవార్, అజిత్ పవార్ ఒక్కటి కావడం.. దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడమే లక్ష్యంగా ఓ నాయకుడు ఏకంగా 3 పార్టీలు మారారు. అయితే అది కూడా కేవలం ఎనిమిది రోజుల వ్యవధిలోనే కావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. థానే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఈ ఆసక్తికర ఉదంతం వెలుగులోకి వచ్చింది.నేరచరిత్ర కలిగిన మయూర్ షిండే అనే వ్యక్తి.. కేవలం 8 రోజుల వ్యవధిలోనే 3 రాజకీయ పార్టీల జెండాలు మార్చేశారు. డిసెంబర్ 22వ తేదీ వరకు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని షిండే శివసేన పార్టీలో ఉండేవారు. అయితే థానే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో.. డిసెంబర్ 23వ తేదీన బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర చవాన్ సమక్షంలో కమలం పార్టీలో చేరారు.సావర్కర్ నగర్ (వార్డు నంబర్ 14) నుంచి బీజేపీ తరఫున తనకు టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ భంగపాటే ఎదురైంది. బీజేపీలో మయూర్ షిండేకు నిరాశ ఎదురవడంతో.. నామినేషన్ల చివరి రోజైన డిసెంబర్ 30వ తేదీన హుటాహుటిన అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎట్టకేలకు ఎన్సీపీ తరఫున ఆయనకు అభ్యర్థిత్వం ఖరారైంది.

అయితే మయూర్ షిండేపై అనేక తీవ్రమైన నేరాలు ఉండటం గమనార్హం. హత్య, హత్యాయత్నం, దోపిడీ వంటి అనేక



కేసులు ఉండటంతోపాటు.. గతంలో మకోకా (ఎంసీఓసీఏ) చట్టం కింద కూడా విచారణను ఎదుర్కొన్నారు. గతంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన కీలక నేత సంజయ్ రౌత్‌ను బెదిరించిన కేసులో మయూర్ షిండే అరెస్ట్ కూడా అయ్యారు. కాగా.. థానే మున్సిపల్ కార్పొరేషన్‌లోని 131 స్థానాలకు జనవరి 15వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 40 స్థానాల్లో.. షిండే శివసేన 87 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్, అజిత్ పవార్ ఎన్సీపీ స్వతంత్రంగానే బరిలోకి దిగుతున్నాయి.

# డాన్ ఇంట నగదు...
# వజ్రాలే... వజ్రాలు

**ఛండీఘడ్ :** ఢిల్లీ-ఎన్సీఆర్‌లో అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని నగదు 5 కోట్ల రూపాయలకు పైగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పాటు సుమారు 8 కోట్ల రూపాయల విలువైన బంగారం, వజ్రాల నగలున్న సూట్‌కేస్, 35 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల పత్రాలు దొరికాయి. మొత్తం కలిపి సుమారు 48 కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సోదాలు మంగళవారం మొదలై బుధవారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. అక్రమంగా సంపాదించిన డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులను, కరెన్సీ నోట్లను లెక్కించే యంత్రాన్ని కూడా పిలిపించారు. రాజకీయ అండతో ఇందర్జీత్ సింగ్ యాదవ్ బెదిరించి డబ్బులు వసూలు చేశాడని, ఈ డబ్బుతోనే అక్రమాలకు పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. యాదవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతను యూఏఈకి పారిపోయి ఉంటాడని అనుమానిస్తున్నారు.హరియాణాకు చెందిన ఇందర్జీత్ సింగ్ యాదవ్ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. అతడు యూఏఈ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండేవాడు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 30న దిల్లీలోని సర్వప్రియా విహార్‌లో ఉన్న ఇందర్‌జిత్




సన్నిహితుడి నివాసంలో ఈడీ సోదాలు మొదలుపెట్టింది. భారీ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు గుర్తించింది." ఇందర్జీత్ సింగ్ యాదవ్ అక్రమంగా బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ప్రైవేట్ ఫైనాన్షియర్ల నుండి బలవంతంగా డబ్బులు తీసుకోవడం, ఆయుధాలతో బెదిరించడం, ఇలాంటి అక్రమ కార్యకలాపాల ద్వారా డబ్బు సంపాదించడం వంటి వాటిపై మనీ లాండరింగ్ కేసు నమోదు చేశాం" అని ఈ కేసు విచారణలో ఉన్న ఒక సీనియర్ అధికారి చెప్పారు.యాదవ్, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆయుధాల చట్టం, ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి, ఛార్జిషీట్లు కూడా దాఖలు చేశారు. ఈడీ దాడుల్లో బయటపడిన ఆస్తుల విలువ చాలా ఎక్కువగా ఉండటంతో, ఈ కేసు మరింత తీవ్రంగా మారింది. యాదవ్ అక్రమ సంపాదన వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌ను ఈడీ అధికారులు బయటపెట్టే పనిలో ఉన్నారు.

## ఆపరేషన్ సిందూర్ తో డీఆర్డీవో
## ఆయుధాల సత్తా ఏంటో అందరికీ తెలిసింది

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంస్థ సేవలను కొనియాడారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయని, మన దేశీయ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసిందని అన్నారు. ఇది సంస్థ నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు. గురువారం ఢిల్లీలోని డీఆర్డీవో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' రూపకల్పనలో డీఆర్డీవో కీలక పాత్ర పోషించనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కింద దేశంలోని కీలక సంస్థాపనలకు పూర్తిస్థాయి వైమానిక రక్షణ కల్పించే బాధ్యతను డీఆర్డీవోకు అప్పగించినట్లు తెలిపారు. ఆధునిక యుద్ధంలో ఎయిర్ డిఫెన్స్ ప్రాముఖ్యతను ఆపరేషన్ సిందూర్ సమయంలో చూశామని, ఈ లక్ష్యాన్ని డీఆర్డీవో త్వరగా సాధిస్తుందని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, సాయుధ బలగాలకు అత్యాధునిక సాంకేతికతను అందించడంలో డీఆర్డీవో చేస్తున్న కృషి అమోఘమని అన్నారు. డీఆర్డీవో శాస్త్రవేత్తల అచంచలమైన నిబద్ధత, శాస్త్రీయ నైపుణ్యం దేశ రక్షణ సన్నద్ధతకు మూలస్తంభాలని పేర్కొన్నారు.

ప్రైవేట్ రంగం, విద్యాసంస్థలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేయడం ద్వారా దేశంలో ఒక బలమైన రక్షణ పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతోందని అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆవిష్కరణలపై దృష్టి సారిస్తూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత పెంచే మార్గాలను అన్వేషించాలని ఆయన సూచించారు. నిరంతరం నేర్చుకుంటూ, భవిష్యత్ టెక్నాలజీలకు అనుగుణంగా సన్నద్ధంగా ఉండాలని డీఆర్డీవో శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు.

## ఫాస్టాగ్‌లపై కేంద్రం శుభవార్త...
## వాహనదారులకు భారీ ఊరట

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ గురువారం ప్రకటించింది. ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది. ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర్ణయంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది. కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేవైవీ అవసరమవుతుందని చీనాూ× స్పష్టం చేసింది. ఎలాంటి ఫిర్యాదులు లేని పాత ఫాస్టాగ్‌లకు కేవైవీ తప్పనిసరి కాదు. వినియోగదారులకు ప్రక్రియను సులభతరం చేస్తూనే, వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు చీనాూ× చర్యలు చేపట్టింది. ఇకపై ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించుకోవాలని బ్యాంకులకు కఠిన నిబంధనలు విధించింది. ఒకవేళ వాహన్ పోర్టల్‌లో వివరాలు లేకపోతే, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (=జ) ద్వారా సరిచూసుకున్న తర్వాతే ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో విక్రయించే ఫాస్టాగ్‌లకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. ఈ మార్పులతో వెరిఫికేషన్ బాధ్యత పూర్తిగా బ్యాంకులపైనే ఉంటుందని, వినియోగదారులకు ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని చీనాూ× తెలిపింది.

## అత్యాధునిక హంగులతో వందే భారత్ స్లీపర్..

దేశంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పరుగులకు సిద్ధమైంది. ఈ రైలుకు సంబంధించిన తొలి రూట్‌ను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు అధికారికంగా ప్రకటించారు. అస్సాంలోని గువాహటి నుంచి పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలు నడవనుందని ఆయన వెల్లడించారు. ఇప్పటికే ఈ రైలు టెస్టింగ్, సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈ సర్వీసును జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఇటీవల కోటా-నాగ్డా సెక్షన్‌లో నిర్వహించిన ఫైనల్ ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో విజయవంతంగా దూసుకెళ్లింది. ఈ రైలులో మొత్తం 16 కోచ్‌లు ఉండగా.. ఇందులో 11 థర్డ్ ఏసీ, 4 సెకండ్ ఏసీ, ఒక ఫస్ట్ ఏసీ కోచ్ ఉన్నాయి. ఒకేసారి మొత్తం 823 మంది ప్రయాణించేలా దీనిని రూపొందించారు. వ్యాపారవేత్తలు, కుటుంబాలు, విద్యార్థులతో పాటు పర్యాటకులకు ఈ రాత్రిపూట ప్రయాణం (ఓవర్‌నైట్ జర్నీ) ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. టికెట్ ధరల విషయానికొస్తే.. ఆహారంతో కలిపి థర్డ్ ఏసీకి సుమారు రూ. 2,300, సెకండ్ ఏసీకి రూ. 3,000, ఫస్ట్ ఏసీకి రూ. 3,600గా ఉండనున్నట్లు సమాచారం. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ ఈ రైలును తీర్చిదిద్దారు. ఎర్గోనామిక్ బెర్తులు, ఆటోమేటిక్ డోర్లు, అత్యాధునిక లైటింగ్, శబ్దం రాకుండా ప్రత్యేక చర్యలు, కవచ్ యాంటీ కొలిజన్ సిస్టమ్ వంటి ఆధునిక హంగులు ఇందులో ఉన్నాయి. వరల్డ్ క్లాస్ సౌకర్యాలతో కూడిన ఈ వందే భారత్ స్లీపర్.. రాత్రి ప్రయాణాల్లో ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుందని రైల్వే శాఖ తెలిపింది.

## రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం...
## డిసెంబరులో భారీ వసూళ్లు

దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం. పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

డిసెంబర్ నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ (జ+ూ) వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ (వా+ూ) వాటా రూ.41,368 కోట్లుగా ఉంది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (×+ూ) ద్వారా అత్యధికంగా రూ.98,894 కోట్లు వసూలయ్యాయి. రుణ బకాయిల చెల్లింపుల కోసం తాత్కాలికంగా కొనసాగిస్తున్న జీఎస్టీ పరిహార సెస్ రూపంలో ప్రభుత్వానికి మరో రూ.4,551 కోట్లు అందాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ సెస్ ద్వారా మొత్తం రూ.88,385 కోట్లు వసూలయ్యాయి. మరోవైపు, డిసెంబరులో జీఎస్టీ రిఫండుల రూపంలో రూ.28,980 కోట్లను ప్రభుత్వం వెనక్కి చెల్లించింది. కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40 శాతం వంటి కొత్త పన్నుల శ్లాబులు ప్రవేశపెట్టినప్పటికీ, పొగాకు, పాన్ మసాలా వంటి వాటిపై సెస్ కొనసాగుతోంది. సెప్టెంబర్ 22 నుంచి కొన్ని వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ, వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం వల్ల వసూళ్లు పెరగడం విశేషం.

### పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానం

ఇదే సమయంలో, పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానాన్ని అమలు చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం పలు నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇటీవలి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందిన సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) చట్టం-2025 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ చట్టం పొగాకు ఉత్పత్తులపై కొత్త ఎక్సైజ్ సుంకం రేట్లను నిర్దేశిస్తుంది. దీనితో పాటు, పాన్ మసాలా తయారీపై సెస్ విధించే హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, 2025 కూడా అదే తేదీ నుంచి అమల్లోకి రానుంది.

ధర్మఘంట

# రోజూ టీ, కాఫీలకు బదులుగా వీటిని తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చు



మనలో చాలా మంది ఉదయం లేవగానే టీ, కాఫీలను తాగుతూ ఉంటారు. అలాగే ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత కూడా టీ, కాఫీలను తాగుతూ ఉంటారు. ఉదయం పూట టీ, కాఫీలను తాగడం వల్ల మన ఆరోగ్యానికి హాని తప్ప ఎటువంటి మేలు కలగదు. వీటికి బదులుగా ఉదయం పూట హెర్బల్ టీలను తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. హెర్బల్ టీలలో కెఫిన్ ఉండదు. వీటిని మూలికలు, పూలు, విత్తనాలు, వేర్లు వంటి వాటితో తయారు చేస్తారు. తరుచూ తాగే టీ ల మాదిరి కాకుండా వీటికి వాడే మూలికలను బట్టి వీటి రుచి, ఆరోగ్య ప్రయోజనాలు మారతాయి. హెర్బల్ టీలు మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూర్చుతాయి. ఉదయం పూట హెర్బల్ టీలను తాగడం వల్ల మన ఆరోగ్యానికి కలిగే మేలు గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

**హైడ్రేషన్ ను పెంచుతుంది..**

రాత్రి చాలా సమయం నిద్రించిన తరువాత శరీరంలో నీటిశాతం తగ్గుతుంది. కనుక ఉదయం నిద్రలేచిన తరువాత హెర్బల్ టీను తాగడం వల్ల శరీరం తిరిగి హైడ్రేటెడ్ గా మారుతుంది. పుదీనా లేదా మందార వంటి వాటితో హెర్బల్ టీలను తయారు చేసి తీసుకోవడం వల్ల రీఫ్రెష్‌మెంట్ గా ఉండడంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. హెర్బల్ టీలలో కెఫిన్ ఉండదు. ఈ టీలను తాగడం వల్ల ఎటువంటి గందరగోళం లేకుండా మన ఉదయం చాలా సజావుగా ఉంటుంది. అల్లం లేదా నిమ్మకాయలతో చేసే టీ లలో ఉండే ఉత్తేజకరమైన మిశ్రమాలు శరీర అవయవాలను సున్నితంగా, సహజంగా మేల్కొల్పుతాయి.

**జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి..**

పుదీనా, అల్లం, సోంపు వంటి మూలికలతో చేసే హెర్బల్ టీ లు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ టీ లను తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. మనం తీసుకునే ఆహారాల్లో ఉండే పోషకాలు కూడా శరీరానికి చక్కగా అందుతాయి. రేగుట, తులసి, డాండెలైన్ వంటి హెర్బల్ టీలను తీసుకోవడం వల్ల కాలేయం, మూత్రపిండాల పనితీరు మెరుగుపడుతుంది. దీంతో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వల్ల శరీరంలో పేరుకుపోయిన విష పదార్థాలు బయటకు తొలగిపోతాయి. దీంతో శరీర ఆరోగ్యం మెరుగుపడు తుంది. ఈ టీలు ఫ్లేవనాయిడ్స్, పాలీఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. హెర్బల్ టీలను తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మన శరీరానికి రోజంతా ఒక రక్షణ కవచంలా ఈ టీలు పని చేస్తాయి.

**జీవక్రియ వేగం పెరుగుతుంది..**

గ్రీన్ రూయిడోస్, దాల్చిన చెక్క వంటి వాటితో చేసే హెర్బల్ టీలను తాగడం వల్ల శరీర జీవక్రియ పెరుగుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరుగుతుంది. ఈ టీలను రోజూ క్రమం తప్పకుండా ఉదయం పూట తీసుకోవడం వల్ల శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. లావెండర్, అశ్వగంధ, కమోమిల్ వంటి హెర్బల్ టీలను తీసుకోవడం వల్ల ఆందోళన తగ్గుతుంది. ఒత్తిడినుండి ఉపశమనం కలుగుతుంది. మనసుకు ప్రశాంతత లభిస్తుంది. స్పియర్‌మింట్ లేదా లికోరైస్ రూట్ వంటి మూలికలతో చేసే హెర్బల్ టీను తాగడం వల్ల హార్మోన్ల అసమతుల్యత తగ్గుతుంది. ముఖ్యంగా పీఎమ్ఎస్, మెనోపాజ్ లక్షణాలతో బాధపడే మహిళలు ఉదయం పూట ఒక కప్పు హెర్బల్ టీ ను తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. కాఫీ, టీలను తాగడం వల్ల ఆమ్లత్వం పెరుగుతుంది. వాటికి బదులుగా హెర్బల్ టీలను తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు ఉపశమనం కలుగుతుంది. యాసిడ్ రిఫ్లెక్స్ తగ్గుతుంది. ఈ టీలను తాగడం వల్ల పేగుపూత వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. హెర్బల్ టీలు అనేక రకాలుగా మన శరీరానికి మేలు చేస్తాయి. మన శరీర అవసరా లకు తగినట్టు వీటిని తీసుకోవచ్చు. ఈ టీలను తీసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అనేక రకాల అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి

# టీ ట్రీ ఆయిల్ మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలను కలిగిస్తుందంటే..?

చర్మ సంరక్షణకు ఉపయోగించే వివిధ రకాల నూనెల్లో టీ ట్రీ ఆయిల్ కూడా ఒకటి. మెలలూకా ఆల్టర్నిఫోలియా అనే మొక్క ఆకుల నుండి తీసిన నూనెను టీ ట్రీ ఆయిల్ అంటారు. ఈ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు యాంటీ మైక్రోబయాల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యంగా చర్మ సమస్యలను తొలగించి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఈ ఆయిల్ ఎంతో సహాయపడుతుంది. కీటక వికర్షణిగా కూడా ఈ నూనె పనిచేస్తుంది. టీ ట్రీ ఆయిల్ ను ఉపయోగించడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. టీ ట్రీఆయిల్ లో యాంటీ మైక్రోబయల్ ప్రభావాన్ని కలిగి ఉండే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు వైరస్ కణత్వచాలను దెబ్బతీసి వాటి మరణానికి కారణమవుతాయి. కనుక ఈ ఆయిల్ ను వాడడం వల్ల చర్మంపై ఉండే సూక్ష్మజీవులు నశించి చర్మ ఇన్ఫెక్షన్ లు రాకుండా ఉంటాయి.



# ఇవి ఆరోగ్యకరమైన ఆహారాలే.. కానీ వీటిని చాలా మంది తప్పుగా తింటున్నారు..



ప్రస్తుత కాలంలో చిరుతిళ్లు, వివిధ రకాల ఆహార పదార్థాల మార్కెట్ ను పెంచుకోవడానికి వాటిని ఆరోగ్యానికి మేలు చేసేవిగా చెప్పి అమ్ముతున్నారు. వీటిలో తక్కువ క్యాలరీలు, ఎక్కువ పోషకాలు ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యప్రయోజనాలు చేకూరుతాయని చెప్పడం వల్ల ప్రజలు వాటిని కొనుగోలు చేసి ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. అలాగే సేంద్రీయ పద్ధతుల్లో తయారు చేసిన ఆహార పదార్థాలు అనగానే ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడడం లేదు. ఆరోగ్యకరమైన ఆహారాలు అని చెప్పినప్పటికీ వీటికి తీపిని జత చేస్తూ ఉంటారు. దీంతో వాటిలో క్యాలరీలు పెరుగుతాయి. ఆహారానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలు అని బ్రాండ్ ఉన్నప్పటికీ వీటిలో చక్కెరలు లేవని అర్థం కాదు. అంతేకాకుండా వీటిని కల్తీ చేయవచ్చు లేదా వాటి పోషకాహార సూచికలను తప్పుగా ముద్రించవచ్చు. ఇలాంటి వాటిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. ఆరోగ్యకరమైన ఆహారాల పేరుతో మార్కెట్ లో లభించే కొన్ని ఆహారాల గురించి అలాగే వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు ఏవిధంగా పెరుగుతుందో వైద్యులు వివరాలను వెల్లడిస్తున్నారు.

**ప్రాసెస్ చేసిన గింజలు, విత్తనాలు..**

గింజలు, విత్తనాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అలాగే వీటిని మనం రోజుకు 25 నుండి 30 గ్రాముల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అయితే ప్రాసెస్ చేసిన గింజలు చాలా రుచిగా ఉంటాయి. దీంతో వాటిని ఎక్కువ మొత్తంలో తింటూ ఉంటారు. వీటిని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. కనుక ప్రాసెస్ చేసిన గింజలకు బదులుగా ముడి గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి. అయితే ప్రాసెస్ చేసిన అవకాడో డిప్స్, సాస్ లల్లో ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలు కూడా ఉంటాయి. ప్రాసెస్ చేసిన అవకాడో డిప్ లను తీసుకోవడం వల్ల క్యాలరీలు ఎక్కువై శరీర బరువు పెరుగుతుంది. కనుక అవకాడోలను నేరుగా తీసుకున్నప్పుడే మన ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.

**రెడీమెడ్ స్మూతీలు..**

కూరగాయలు, పండ్లతో చేసిన రెడీమెడ్ స్మూతీలు మనకు మార్కెట్ లో లభిస్తూ ఉంటాయి. పండ్లు, కూరగాయలతో చేయడం వల్ల ఇవి ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిలో చక్కెరలు అధికంగా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు క్యాలరీలు కూడా పెరుగుతాయి. కనుక తాజా పండ్లతో అప్పటికప్పుడు స్మూతీలను చేసి తీసుకోవడం మంచిది. ప్యాకెట్ లలో లభించే గ్రానోలా, కార్న్‌ఫ్లేక్స్ వంటి వాటికి చక్కెరను జత చేసి అమ్ముతూ ఉంటారు. ఇవి ఆరోగ్యకరమే అయినప్పటికీ చక్కెరలను జత చేయడం వల్ల క్యాలరీల శాతం పెరుగుతుంది. దీంతో వీటిని తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. కనుక వీటి ఎంపికలో జాగ్రత్త వహించడం చాలా అవసరం.

**ప్రోటీన్ బార్స్..**

ప్రోటీన్ బార్ లేదా ఎనర్జీ బార్ లను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే మేలు కంటే హానే ఎక్కువగా ఉంటుంది. వీటిలో చక్కెరలు అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల డయాబెటిస్, ఊబకాయం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఇంట్లోనే చక్కెరలు లేకుండా ప్రోటీన్ బార్ లను తయారు చేసుకోవడం మంచిది. సలాడ్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే వీటిలో వాడే సలాడ్ డ్రెస్సింగ్స్ వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఈ డ్రెస్సింగ్స్ లో కొవ్వును పెంచే పదార్థాలతో పాటు హానికరమైన పదార్థాలు కూడా ఉంటాయి. కనుక ఇంట్లోనే ఈ డ్రెస్సింగ్స్ ను తయారు చేసుకోవడం ఉత్తమం. ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంపిక చేసుకునేటప్పుడు ప్యాకెట్ వెనుక ఉండే లేబుళ్లను పరిశీలించడం చాలా అవసరం. అదనంగా జోడించిన చక్కెరలు ఉండే ఆహారాలను తినకూడదు. తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

# వీటిని తిందాం.. బలంగా ఉందాం



చలికాలం వచ్చిందంటే చాలు.. వాతావరణంలో మార్పుల వల్ల మన రోగనిరోధక శక్తి నెమ్మదిస్తుంది. దీనివల్ల అలర్జీలు, చర్మం పొడిబారడం, గొంతు నొప్పి, దగ్గు వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటి సమయంలోనే శరీరంలోని అవయవాలను దృఢంగా ఉంచుకోవడం అత్యంత అవసరం. అందుకోసం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన 5 రకాల ఆహారాల గురించి తెలుసుకుందాం. ఆవ ఆకు కూర: ఉత్తర భారతదేశంలో 'సర్సో'గా పిలిచే ఆవాకు కూరలో పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, సి, కె ఉండటమే కాకుండా పీచు పదార్థం అధిక స్థాయిలో ఉండి జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది. వారంలో ఐదుసార్లయినా దీన్ని భోజనంలో భాగం చేసుకుంటే మంచిది.

పచ్చి పసుపు: పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు, వాపును తగ్గించే గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. శరీరంలో మంటను తగ్గించడానికి అద్భుతమైన ఔషధం కూడా. ప్రతిరోజు ఉదయాన్నే గ్లాస్ నీటిలో చిటికెడు పసుపును కలుపుకొని తాగండి.

ఖర్జూరం: శరీరానికి తక్షణ శక్తిని, వెచ్చదనాన్ని అందించడంలో ఖర్జూరం సాటిలేనిది. ఇందులో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గిస్తుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు అలసటను దూరం చేసి, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. నీరసంగా ఉన్నప్పుడు వీటిని స్నాక్స్‌లా తినడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందుతారు.

ఉసిరి: విటమిన్ సి నిధిగా పిలిచే ఉసిరి చలికాలంలో వచ్చే జలుబు, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. దాన్ని కోసిన తర్వాత కూడా అందులోని పోషకాలు త్వరగా నశించకపోవడం ఉసిరిలోని గొప్ప లక్షణం. అందుకే దీన్ని ఏ రూపంలో తీసుకున్నా పూర్తి ప్రయోజనం అందుతుంది.

నువ్వులు: చూసేందుకు చిన్నవిగా కనిపించినా నువ్వుల్లో అపారమైన ఆరోగ్య శక్తి దాగి ఉంటుంది. ఇవి శరీరంలో వేడిని పుట్టించే గుణాన్ని కలిగి ఉంటాయి. అన్ని రకాల గింజల కంటే నువ్వులలోనే క్యాల్షియం అత్యధికం ఉండటం మూలంగా ఎముకల బలానికి, కీళ్ల ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది. లడ్డూలు, చికీల రూపంలో వీటిని తీసుకోవడం ఉత్తమం.



ధర్మఘంట

# చివరికి నీరందేనా?



**మానకొండూర్:** ఎల్ఎండీ ఆయకట్టు భూములకు నేటినుంచి కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల చేయనున్నారు. బుధవారం ఉదయం 11గంటలకు ప్రాజెక్టు వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అధికారులు స్విచ్ఆన్ చేసి నీటిని విడుదల చేయనున్నా రు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురియడంతో ఎల్ఎండీ నిండుకుండగా మారింది. ఆయకట్టు పరిధిలోని చెరువు, కుంటలు కూడా నీటితో కళకళలాడు తున్నాయి. వరి కోతల నాటికి ప్రాజెక్టు సాగునీరు సరిపపోకపోతే మిడ్మానేరు ద్వారా అందిస్తామని, యాసంగిలో ఆ పరిస్థితి రాకపోవచ్చని ఎస్సారెస్పీ అధికారులు వెల్లడించారు. ఆయకట్టు పరిధిలో వరినాట్లు జోరందుకోగా.. స్టేజ్1, స్టేజ్2 కింద 9.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. అక్కడక్కడ ఉపకాలువల నిర్వహణ లేకపోవడంతో చివరి వరకు సాగునీరు అందడం కష్టమేనని రైతులు అంటున్నారు.

**వారబందీ పద్ధతిలో సాగునీరు**

ఎల్ఎండీ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు చివరి భూముల వరకు వారబందీ పద్ధతిలో రెండు స్టేజ్ల్లో సాగునీరు అందించనున్నారు. 146 కిలోమీటర్ నుంచి 284 కిలో మీటరు వరకూ స్టేజ్1గా, 284 కిలో మీటరు నుంచి 340 కిలో మీటరు వరకు స్టేజీ2గా విభజించారు. ఈ రెండు స్టేజ్ల పరిధిలో 9.40 లక్షల ఎకరాలు సాగవుతోంది. స్టేజీ1కు 7రోజుల పాటు, స్టేజ్2 పరిధిలో ఎనిమిది రోజులపాటు సాగునీరు విడుదల చేయనున్నారు.

**అధ్వానంగా ఉపకాలువలు**

కాకతీయ కాలువ పరిధిలోని ఉపకాలువలు ఆధ్వానంగా ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు అక్కడక్కడ కూలిపోవడంతో చివరి ఆయకట్టుకు నీరు అందుతుందో లేదోనని ఆనుమానం వ్యక్తం చేస్తున్నారు. యేటా ఉపాధిహామీ ద్వారా కాలువల్లోని చెత్తను తొలగించినా.. కొద్దిరోజులకే యథాస్థితికి చేరుతోందని చెబుతున్నారు. ఉపకాలువల్లో తుంగ, చెట్లు పెరిగి సాగునీరు వెళ్లేందుకు ఆటంకం ఏర్పడుతోంది. మానకొండూర్ పరిధిలోని డీబీఎం 2 సదాశివపల్లి రైస్మిల్లుల వద్ద వద్ద సిల్ట్ పేరుకుపోయి, సాగునీరు యేటా రోడ్డుపై పారుతోంది. మానకొండూర్లోని డీబీఎం3 వద్ద కాలువకు గండిపడే ప్రమాదముంది. డీబీఎం6 పరిధిలోని 4 ఎల్ ఉప కాలువ ఊటూరు నుంచి ఇప్పలపల్లికి వెళ్లే ఉపకాలువలో చెత్తపేరుకుపోవడంతో గండ్లు పడుతు న్నాయి. గట్టుదుద్దెనపల్లి శివారులోని డీబీఎం9 ఉపకాలువ పరిస్థితి కూడా అదే. పేరుకుపోయిన కాలువలపై అధికారులు దృష్టిపెట్టి, ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# నెలన్నరగా పడిగాపులే..!



**కౌటాల :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తున్నది. తేమ పేరిట సాకులు చెబుతూ కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించింది. ఇకనైనా సర్కారు స్పందించి వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వడ్లు కొనుగోలు చేయాలని రైతాంగం వేడుకుంటున్నది.

**45 రోజులు దాటుతున్నా..**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలో ఏడు వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. పంట కోసి 45 రోజులు దాటుతున్నా తేమ పేరిట కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు వీరవెల్లి, సాండ్గాం, కుంభారీ, కౌటాల, గుడ్లబోరి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం 17 శాతంకన్నా తక్కువగా తేమ ఉంటేనే కొంటున్నది. వరి ధాన్యాన్ని ఎంత ఆరబెడుతున్నా చలి కాలం కావడంతో తేమశాతం తగ్గడం లేదు. 18 నుంచి 25 వరకు తేమ శాతం వస్తుంది. పగలు ఎండ తీవ్రత ఉన్నప్పటికీ రాత్రి మంచు కురుస్తుండడంతో తేమ శాతం పడిపోతున్నది. ఉదయం తిరిగి వడ్లను ఆరపెట్టినా ఫలితం లేకుండా పోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతం తగ్గితేనే కొంటామని అధికారులు చెప్పడం, ప్రస్తుత పరిస్థితుల్లో వడ్లు తేమ శాతం తగ్గకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నానాతంటాలు పడుతున్నారు. ఇక కొనుగోలు కేంద్రాల వద్ద స్థలం లేక కొందరు రైతులు పొలాల వద్దే వడ్లను ఆరపెట్టుకుంటున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రాత్రీ పగలూ పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం సన్నరకాలకు క్వింటాలుకు రూ. 2389తో పాటు రూ. 500 బోనస్, దొడ్డు రకాలకు క్వింటాలుకు రూ. 2369గా ధర నిర్ణయించింది. సర్కారుకు అమ్మితే పంటకు తగిన ఫలితం దక్కుతుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ తేమ పేరిట ఇబ్బందులు పెడుతుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తేమ శాతం పేరిట ఇబ్బందులు పెట్టకుండా కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

**సాకులు చెబుతున్నరు**

నానా తంటాలు పడి పంట తీస్తే కొనేటోళ్లు లేరు. వరి కోసినప్పటి నుంచి ఇంత వరకు అమ్ముడుపోకపాయే. మస్తు తిప్పలైతంది. పొద్దుగాల పోయి వడ్లు ఆరబెట్టడం.. తిరిగి సాయంత్రం కుప్ప పోయడమే అయితంది. తేమ పేరిట ఇలా ఇబ్బందులు పెట్టడం సరికాదు. ఇవే వడ్లను మేము రైస్ మిల్లుల్లో పట్టిస్తే బియ్యం మంచిగైతన్నయి. కానీ కొనుగోలు కేంద్రంలో మాత్రం సాకులు చెబుతూ కొంటలేరు.


**పొద్దంతా వడ్లకాడే ఉండుడైతంది**

సార్లు తేమ పేరిట వడ్లు కొంటలేరు. రోజూ పొద్దున వడ్లు ఆరబెట్టడం.. సాయంత్రం తిరిగి కుప్ప చేయడంతోనే పొద్దంతా పోతుంది. పనులన్నీ వదులుకొని వడ్లకాడే కావలి ఉండాల్సి వస్తున్నది. పంట అమ్ముదామంటే తేమ పేరిట సాకులు చెప్పవట్టే. ఇగ గిట్లయితే వడ్లు ఎప్పుడు అమ్ముడు.. ఇగ వేరే పంట ఎప్పుడు వేసుడు. ఇప్పటికే 45 రోజులైతంది. ఇకనైనా సర్కారోళ్లు దయచూపి వడ్లను కొనాలి.

**మంచుకు వడ్లు మొలకలొస్తున్నయి..**

రోజూ మంచుతోటి వడ్లు మొలకలొస్తున్నాయి. ఇన్ని రోజుల సంది వడ్లు ఎండబెట్టిన. కానీ అధికారులు సాకులు చెబుతూ కొంటలేరు. మస్తు తిప్పలైతంది. గిట్లా ఎప్పుడు కాలే. వడ్లు మొత్తం ఎలుకలు బుక్కుతున్నయి. ఇకనైనా సార్లు మా బాధలను చూసైనా వడ్లు కొని న్యాయం చేయాలి.

# భార్యభర్తలకు వేర్వేరు పోలింగ్ కేంద్రాలు..
# ఏదులాపురం మున్సిపాలిటీలో చిత్రవిచిత్రాలు



**ఖమ్మం రూరల్:** ఒక ఇంట్లో నలుగురు ఓటర్లు ఉంటే నలుగురికి వేర్వేరు పోలింగ్ కేంద్రాలు.. ఎన్నికలు వచ్చినప్పుడు భర్త ఒక పోలింగ్ కేంద్రంలో ఓటు వేస్తే.. భార్య మరో పోలింగ్ కేంద్రంలో ఓటు వేయాలి. పిల్లలు మరో పోలింగ్ కేంద్రానికి వెళ్లాలి. ఇది ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలోని 23వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలోని ఓటర్ల దుస్థితి. ఈ సమస్య గురించి సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. సాంకేతిక, ఇతరత్రా కారణాలను చూపిస్తూ ఈ సమస్యను అలాగే పెండింగ్లో పెట్టేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 23వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఓటర్ల దుస్థితి ఇలా ఉంది. 2008 సంవత్సరంలో నాటి ప్రభుత్వం బీపీఎల్ కుటుంబాలను గుర్తించి ఇళ్ల స్థలాలను అందించడంతోపాటు పక్క గృహాలను సైతం నిర్మాణం చేసి లబ్ధిదారులకు అందజేసింది. అప్పట్లో ఈ కాలనీ పెద్దతండా పంచాయతీ పరిధిలో ఉండే. గత సంవత్సరం ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటుకావడంతో సత్యనారాయణపురం, సాయినగర్, ఇందిరమ్మ కాలనీలను కలిపి 23వ డివిజన్గా ఏర్పాటు చేశారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ నూతనంగా ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉండే ప్రజలు జలగం నగర్, నాయుడుపేట, ఏదులాపురం ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారు. వీరంతా తమ ఓటును 23వ డివిజన్కు మార్చుకోవడం కోసం దరఖాస్తులు కూడా చేసుకున్నారు. అయితే వారి ఓటును బదిలీ చేసే సమయంలో బీఎల్వోలు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఒక కుటుంబంలోని నలుగురు ఓటర్లు తమ ఓటును మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకున్నప్పుడు.. వారందరికీ ఒకే పోలింగ్ బూత్ ఇవ్వాల్సిం దిపోయి.. ఒక్కొక్కరికీ ఒక్కో బూత్ను కేటాయించారు. ఇందిరమ్మ కాలనీకి మార్చుకున్న ఓట్లను అక్కడి సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ క ప్రస్తుతం ఇందిరమ్మ కాలనీలో సుమారు 600 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరంతా ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. తొందరలోనే మున్సిపల్ ఎలక్షన్స్ జరిగే అవకాశం ఉండటంతో ఇప్పటికైనా సంబంధిత ఎన్నికల అధికారులు జోక్యం చేసుకుని, తమ కాలనీలోని వారందరినీ ఒకే పోలింగ్ కేంద్రానికి అనుసంధానించాలని కోరుతున్నారు. లేదంటే సమీప అంగన్వాడీ కేంద్రంలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థి దశ నుంచి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలి



**నార్నూర్ :** మనిషి భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క విద్యకు మాత్రమే ఉంటుందని నార్నూర్ సర్పంచ్ బానోత్ కావేరి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉన్నత చదువులు చదివి తాను రాజకీయంలోకి అడుగుపెట్టానన్నారు. ప్రజా సేవకు ప్రజలు సర్పంచ్ గా గెలిపించారని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని, ఆ దిశగా కష్టపడి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, వార్డెన్ వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## పీష్వాలపై వీరోచిత పోరాటం..
## ఘనంగా శౌర్య దివస్ విజయోత్సవ వేడుకలు



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలాలలోని ముల్లంగి, కొత్తపల్లి హెచ్, తాడిహత్నూర్, దుప్పాపూర్, లోకరికే, ధాబా, మారేగావ్, గుండాల, బుద్ధగూడా, మేడిగూడతోపాటు దళిత వాడల్లో గురువారం శౌర్య దివస్ విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భీమా కోరేగావ్ యుద్ధంలో పీష్వాలపై వీరోచితంగా పోరాడి అసువులు బాసిన మహార్వీరులకు శ్రద్ధాంజలి ఘటించి సౌర్యసూస్థాపానికి నివాళి అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోకండే చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 1818 జనవరి 1న భీమా కోరేగావ్ గ్రామంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటంలో కేవలం 500 మంది మహార్ సైనికులు 28 వేల మంది పీష్వా సైన్యాన్ని ఓడించారన్నారు. ఈ ఘటనలు 22 మంది మహార్ సైనికులు వీరమరణం పొందారు. పీష్వా, మహార్ల మధ్య జరిగిన యుద్ధం లో విజయం సాధించినందున అప్పటినుంచి జనవరి 1న శౌర్య దినోత్సవంగా జరుపుకుం టున్నారు. ఈ యుద్ధంలో మృతి చెందిన సైనికులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, మాజీ జెడ్పీటీసీ హేమలత బ్రిజ్జిలాల్, కేశవ్, విట్టల్, సునీల్, మొబైల్, దయానంద్, యువకులు, మహిళలు ఉన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఇప్పించాలని
## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి



**వేములవాడ :** ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన బకాయిలను ఇప్పించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గురువారం వేములవాడలో రిటైర్డ్ ఉద్యోగులు వినతిపత్రం అందజేసి కోరారు. తాము ఉద్యోగ విరమణ పొంది 22 మాసాల అవుతున్నందున రావాల్సిన బకాయిలు ప్రభుత్వం నుండి అందకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 42 మంది ఆవేదనతో ఉద్యోగులు మృతి చెందారని కూడా తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమ బకాయలు ఇప్పించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రిటైర్మెంట్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జనపాల వెంకటయ్య, డివిజన్ కన్వీనర్ ధర్మయ్య, కో కన్వీనర్ తిరుపతి, శ్రీనివాస్, చక్రపాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్‌లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక
## బాపురెడ్డి జన్మదిన వేడుకలు



**కథలాపూర్ :** కథలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగం భూమయ్య, బద్దం మహేందర్రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు కొండ ఆంజనేయులు, పుర్కుటపు సంతోష్రెడ్డి, గుండారపు గంగాధర్, శేఖర్ రెడ్డి, ఎంజీ రెడ్డి, ముస్కు శ్రీనివాస్, తీట్ల శంకర్, ఎండీ రఫీ, సంజీవ్, జనార్ధన్ రెడ్డి, ప్రతాప్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మఘంట

## బిజినెస్

## వొడా-ఐడియాకు భారీ ఊరట

**న్యూఢిల్లీ :** పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి ఉనికి కోసం పోరాడుతున్న దేశీయ టెలికాం సంస్థ వొడాఫోన్-ఐడియాకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరిలూదింది. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇక్కడ సమావేశమైన కేంద్ర క్యాబినెట్ భారీ రిలీఫ్ ప్యాకేజీని ప్రకటించింది మరి. సదరు కంపెనీకి గొప్ప ఊరటనిస్తూ సర్దుబాటు స్థూల ఆదాయ (ఏజీఆర్) బకాయిలను రూ.87,695 కోట్లకు ఫ్రీజ్ చేయాలని నిర్ణయించింది. అంతేగాక చెల్లింపులపై ఐదేండ్ల మారటోరియంను కూడా ఇచ్చింది. మారటోరియంపైనా అదనపు చెల్లింపులేవీ ఉండబోవని తెలుస్తున్నది. దీంతో పునఃమదింపునకు మార్గం సుగమమైనట్టైంది. అలాగే ఈ బాకీల చెల్లింపులను వొడా-ఐడియా 2031-32 నుంచి మొదలు పెట్టడానికి వెసులుబాటు లభించింది. అయితే 2040-41 నాటికి అన్నింటినీ చెల్లించాల్సి ఉంటుందని కంపెనీకి కేంద్రం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్టు సమాచారం. కాగా, వొడాఫోన్-ఐడియాలో కేంద్రానికి 48.9 శాతం వాటా ఉన్నది. ఈ సంస్థకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 కోట్ల కస్టమర్లున్నారు.

**11% నష్టాల్లో కంపెనీ షేర్లు**

వొడాఫోన్-ఐడియా షేర్లు బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీగా నష్టపోయాయి. అయితే కంపెనీకి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చినా.. మదుపరులు ఆశించిన స్థాయిలో లేకపోవడమే ఇందుకు కారణమని విశ్లేషిస్తున్నారు. బీఎస్ఈలో షేర్ విలువ 10.85 శాతం, ఎన్ఎస్ఈలో 10.77 శాతం పతనమై రూ.10.76వద్ద ముగిసింది.



### పెరుగనున్న సిగరెట్లు, బీడీ, పాన్ మసాలా ధరలు..
### ఫిబ్రవరి 1 నుంచి అమలు



**న్యూఢిల్లీ:** సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు పెరుగనున్నాయి. వాటిపై జీఎస్టీతోపాటు అదనపు సెస్ విధించనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ విధిస్తారు. బీడీలపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. అలాగే పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధిస్తారు. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు ఉంటుంది. గతంలో ఉన్న కంపన్‌సేషన్ సెస్సు స్థానంలో ఈ కొత్త సెస్సు అమలు చేస్తారు. మరోవైపు చూయింగ్ టొబాకో, జర్దా సెంటెడ్ టొబాకో, గుట్కా ప్యాకింగ్ యంత్రాలు (సామర్థ్య నిర్ధారణ, సుంకం వసూలు) నియమాలను కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. దీంతో వాటి తయారీ మెషిన్స్‌పై కూడా అదనపు పన్నులు ఉంటాయి. అయితే పాన్ మసాలా తయారీపై కొత్తగా ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకుపై ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి అనుమతించే రెండు బిల్లులను డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించింది.

### కొత్త ఏడాది బిగ్ షాక్..
### భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర



కొత్త ఏడాది తొలిరోజే వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు బిగ్ షాక్ ఇచ్చాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో అల్లాడుతున్న సామాన్యులపై మరో భారం మోపాయి. దేశవ్యాప్తంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధరను భారీగా పెంచాయి. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధరపై రూ.111 బాదాయి. ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబై, హైదరాబాద్ సహా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో కొత్త ధరలు నేటి నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.1691.50కు పెరిగింది. కోల్‌కతాలో రూ.1,795, ముంబైలో రూ.1,642.50, చెన్నైలో రూ.1,849.50కి పెరిగింది. అయితే, కాస్త ఊరటనిచ్చే విషయం ఏంటంటే.. గృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కిలోల సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదు. గత కొన్ని రోజులుగా వీటి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదల హోటళ్లు, రెస్టారెంట్లు, చిరు వ్యాపారులపై మరింత భారం పడనుంది.

### ఒక్క యాప్: రైల్లో పోయిన ఐప్యాడ్ దొరికిందిలా..



రైల్లో ప్రయాణించేటప్పుడు.. కొన్ని సందర్భాల్లో విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్స్ ఇతరత్రా మరిచిపోయే అవకాశం ఉంది. వాటిని తిరిగి పొందటం ఒకప్పుడు కష్టంగా ఉండేది. అయితే ఇప్పుడున్న టెక్నాలజీకి అదేం పెద్ద కష్టమేమీ కాదు. ఇలాంటి సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 27న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో భోపాల్‌కు వెళుతున్నప్పుడు తన ఐప్యాడ్‌ను మర్చిపోయానని ఎక్స్ యూజర్ 'దియా' వెల్లడించారు. ట్రైన్ దిగిన ఒక గంట తరువాత మరిచిపోయిన విషయం గ్రహించి, చాలా బాధపడినట్లు ఆమె వెల్లడించారు. రైల్లో మరిచిపోయిన తన ఐప్యాడ్ తిరిగిపొందటానికి.. రైల్వే హెల్ప్‌లైన్ (ఛ139)కు కాల్ చేసి, యాప్ ద్వారా ఫిర్యాదు చేసింది. దీనికి స్పందించిన సిబ్బంది.. ట్రైన్ వివరాలు, కోచ్ నెంబర్ ఆధారంగా ఆమె ఐప్యాడ్ గుర్తించారు. ఆ తరువాత ఆమెకు కాల్ చేసి దానిని అప్పగించారు. ఈ విషయాన్ని దియా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఐప్యాడ్ తిరిగి పొందటంతో దియా చాలా సంతోషించింది. సిబ్బందికి కృతజ్ఞత చెబుతూ.. మరో ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. తమకు ఎదురైన సంఘటనల గురించి కూడా వెల్లడించారు.

### 6 నెలల్లో రూ. 660 కోట్లు కాపాడింది..



ఆన్‌లైన్ ఆర్థిక మోసాలను అరికట్టేందుకు ఉద్దేశించిన డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంలో 1,000కి పైగా బ్యాంకులు, థర్డ్ పార్టీ యాప్‌లు, పేమెంట్ టెక్నాలజీ సంస్థలు చేరినట్లు టెలికం శాఖ (డాట్) వెల్లడించింది. అవి అమలు చేస్తున్న ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్లతో (ఎఫ్ఆర్ఐ) బ్యాంకింగ్ వ్యవస్థలో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఏకంగా రూ. 660 కోట్ల ఆర్థిక నష్టాలను నివారించడం సాధ్యపడిందని పేర్కొంది. ఎఫ్ఆర్ఐ అమలుపై అవగాహన పెంచేందుకు సంబంధిత వర్గాల కోసం ప్రత్యేక సెషన్లను నిర్వహిస్తున్నట్లు వివరించింది. ఇప్పటివరకు 16 సెషన్లను నిర్వహించినట్లు డాట్ తెలిపింది. దేశీయంగా సైబర్‌నేరాల తీరుతెన్నులు నాటకీయంగా మారిపోయాయని పేర్కొంది. మోసగాళ్లు చట్టబద్ధమైన టెలికం మార్గాల కళ్లు గప్పి, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల్లాంటి అధునాతన నేరాలకు పాల్పడుతున్నారని వివరించింది. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు సంచార్ సాథీ ప్లాట్‌ఫాం ద్వారా ప్రజల భాగస్వామ్యం కూడా పెరగడం తోడ్పడుతోందని డాట్ తెలిపింది. ఈ పోర్టల్, మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించింది.

## స్పోర్ట్స్

## వన్డే జట్టు 2025 కెప్టెన్‌గా రోహిత్..
## టాపార్డర్ బ్యాటర్లుగా కోహ్లీ, రూట్!



వన్డేల్లో వీరకొట్టుడుతో అభిమానులను అలరిస్తున్న భారత క్రికెటర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ 'ఈఎస్‌పీఎన్ వన్డే జట్టు 20252కు ఎంపికయ్యారు. నిరుడు టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్‌కు కెప్టెన్సీ దక్కగా.. దక్షిణాఫ్రికాపై శతకాలతో రెచ్చిపోయిన కోహ్లీ బ్యాటింగ్ ఆర్డర్లో మూడో స్థానం కాపాడుకున్నాడు. 2025లో వన్డేల్లో అద్భుతంగా రాణించిన 11 మందితో గురువారం ఈఎస్‌పీఎన్ జట్టును ప్రకటించింది. అందులో భారత్ నుంచి రో-కోకు మాత్రమే చోటు దక్కింది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా చెలరేగిపోతున్న భారత సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఈఎస్‌పీఎయన్ జట్టులో చోటు సంపాదించారు. కెప్టెన్, ఓపెనర్‌గా రోహిత్ ఎంపికవ్వగా.. అతడికి జోడీగా దక్షిణాఫ్రికా కుర్రాడు మాథ్యూ బ్రీట్జ్‌ను తీసుకున్నారు. మూడో స్థానంలో కోహ్లీ, నాలుగో స్థానానికి జో రూట్ సెలెక్ట్ అయ్యారు. నిరుడు సెంచరీలతో రెచ్చిపోయిన విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా చోటు దక్కించుకున్నాడు. మిచెల్ శాంట్నర్, హ్యాట్ హెన్రీ(న్యూజిలాండ్) బౌలింగ్ యూనిట్‌లో నిలిచారు. ఇంగ్లండ్ స్టార్లు ఆదిల్ రషీద్ స్పిన్నర్‌గా, జోఫ్రా ఆర్చర్, జైడెన్ సీల్స్(వెస్టిండీస్) పేస్ బౌలర్లుగా వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025కు ఎంపికయ్యారు.

**వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025**

రోహిత్ శర్మ(కెప్టెన్), మాథ్యూ బ్రీట్జ్, విరాట్ కోహ్లీ, జో రూట్, షాయ్ హోప్(వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్.

మహిళల వన్డే జట్టు 2025లో ఏకంగా నలుగురు భారత క్రికెటర్లు ఉన్నారు. వన్డే వరల్డ్‌కప్‌లో చెలరేగి ఆడిన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రీచా ఘోష్‌లు తుది జట్టులో నిలిచారు. సంచలన ఇన్నింగ్స్‌లతో దక్షిణాఫ్రికాను ఫైనల్ చేర్చిన లారా వొల్వార్డ్ ఈ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది.

**మహిళల వన్డే జట్టు2025**

స్మృతి మంధాన, లారా వొల్వార్డ్(కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, మరినే కాప్, అష్ గార్డ్‌నర్, దీప్తి శర్మ, రీచా ఘోష్(వికెట్ కీపర్), నడినే డీక్లెర్క్, ఫాతిమా సనా, అలనా కింగ్, సోఫీ ఎకిల్‌స్టోన్.

### మళ్లీ రషీద్‌కే పగ్గాలు..
### అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట..!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మనుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు.

ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మనుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. మెగా టోర్నీ గ్రూప్ దశలో ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌ను రషీద్ సేన ఢీకొట్టనుంది.

### సిడ్నీ టెస్టులో ఖవాజా..
### ఆస్ట్రేలియా స్క్వాడ్ ఇదే!



యాషెస్ సిరీస్‌ను గెలుపొందిన ఆస్ట్రేలియా నామమాత్రమైన ఐదో మ్యాచ్‌లో విజయంపై కన్నేసింది. మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్ షాకివ్వడంతో క్లీన్‌స్వీప్ అవకాశాన్ని చేజార్చుకున్న ఆతిథ్య జట్టు 4-1తో సిరీస్‌ను ముగించాలనుకుంటోంది. సిడ్నీ టెస్టు (రాఎంఅవఎ ఎవర్)లో ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టాలనే ఉద్దేశంతో కొత్త ఏడాది మొదటి రోజే కంగారూ ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చారు. ఆనవాయితీకి విరుద్ధంగా ఈసారి మ్యాచ్‌కు మూడు రోజుల ముందే క్రికెట్ ఆస్ట్రేలియా తమ స్క్వాడ్‌ను ప్రకటించింది. అయితే.. స్టీవ్ స్మిత్ సారథిగా 15 మందితో కూడిన బృందంలో ఏ మార్పులు చేయలేదని ఆ దేశ బోర్డు వెల్లడించింది. స్వదేశంలో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాల తర్వాత తొలి ఓటమి ఎదురైంది ఆస్ట్రేలియాకు. పెర్త్, బ్రిస్బేన్, అడిలైడ్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించిన ఆసీస్.. మెల్‌బోర్న్‌లో మాత్రం తడబడింది. క్రిస్మస్ తెల్లారి జరిగిన బాక్సింగ్ డే టెస్టులో జోష్ టంగ్ విజృంభణతో కంగారూ బ్యాటర్లు తోకముడిచారు. దాంతోడ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైన స్టీవ్ స్మిత్ బృందం సిడ్నీలో పంజా విసరాలనుకుంటోంది. సిరీస్‌లో ఆఖరిదైన ఈ టెస్టులో చెలరేగి 4-1తో ట్రోఫీ అందుకోవాలని ఆతిథ్య జట్టు భావిస్తోంది. ఓపెనర్ నుంచి మిడిలార్డర్‌కు పడిపోయిన ఉస్మాన్ ఖవాజా సిడ్నీ టెస్టు తర్వాత వీడ్కోలు పలుకుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్ విషయానికొస్తే.. .. 14 ఏళ్ల తర్వాత మెల్‌బోర్న్‌లో విజయంతో సిరీస్‌లో బోణీ చేసింది. కుర్రాళ్లు జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్సే, జోష్ టంగ్ రాణించడంతో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టిన ఇంగ్లండ్ .. సిడ్నీలోనూ గెలుపుపై ధీమాగా ఉంది. జనవరి 4న సిడ్నీ మైదానంలో ఇరుజట్ల మధ్య చివరి టెస్టు జరుగనుంది.

**ఆస్ట్రేలియా స్క్వాడ్**

స్టీవ్ స్మిత్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, మార్నస్ లబూషేన్, అలెక్స్ క్యారీ(వికెట్ కీపర్), బ్రెండన్ డగెట్, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, టాడ్ మర్ఫీ, మైఖేల్ నెసెర్, జై రిచర్డ్‌సన్, మిచెల్ స్టార్క్, స్కాట్ బొలాండ్.

ధర్మఘంట


## ఓటీటీలో 'రాజ్ తరుణ్' సినిమా.. ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే



రాజ్ తరుణ్ నటించిన 'పాంచ్‌మినార్' సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పటికే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, తాజాగా మరో ఓటీటీలోకి ఈ మూవీ వచ్చేసింది. రామ్ కడుముల దర్శకత్వం వహించిన ఈ మూవీలో రాశీ సింగ్ హీరోయిన్ కాగా బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 1 నుంచి ఆహా తెలుగు ఓటీటీలో పాంచ్ మినార్ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. థియేటర్‌లో పెద్దగా ప్రేక్షకులను ఈ మూవీ మెప్పించలేకపోయింది. దీంతో కేవలం వారానికే అమెజాన్ ప్రైమ్‌లో మొదటగా స్ట్రీమింగ్‌కు వచ్చేసిన విషయం తెలిసిందే.. గోవిందరాజు సమర్పణలో మాధవి, ఎంఎస్‌ఎం రెడ్డి ఈ మూవీని నిర్మించారు. ఆహాలో ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే కావడం విశేషం.

**కథేంటి..?**

కిట్టు (రాజ్ తరుణ్) నిరుద్యోగి. ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాలనుకుంటాడు. బిట్‌కాయిన్ స్కామ్ ఐదు లక్షలు పోగొట్టుకుంటాడు. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు క్యాబ్ డ్రైవర్‌గా మారతాడు. ఒకసారి ఇద్దరు హంతకులు కిట్టు క్యాబ్ బుక్ చేసుకుని అతడి ముందే ఓ హత్య చేస్తారు. వాళ్ల ముందు చెవిటివాడిగా నటించి తప్పుకున్న కిట్టు తర్వాత ఏం చేశాడు? అదేరోజు కిట్టుకు కోట్ల రూపాయల డబ్బు ఎలా వచ్చింది? దాంతో ఏం చేశాడు? అన్నది ఓటీటీలో చూడాల్సిందే!



## నిర్మాతగా జనసేన కార్యదర్శి.. డిజాస్టర్ దర్శకుడితో పవన్ సినిమా

పవన్ కల్యాణ్ హీరోగా, సురేందర్ రెడ్డి దర్శకత్వంలో కొత్త సినిమాను ప్రకటించారు. జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీలో పవన్ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వీరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని చాలారోజుల క్రితమే ప్రకటించారు. దర్శకుడు సురేంద్ర రెడ్డి 2023లో తెరకెక్కించిన ఏజెంట్ సినిమా భారీ డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ మూవీ తర్వాత ఆయన మరో సినిమా ప్రకటించలేదు. అయితే, తాజాగా పవన్ కల్యాణ్‌తో సినిమా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. వక్కంతం వంశీ ఈ ప్రాజెక్ట్‌కు కథ అందిస్తున్నాడు. అయితే, డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఇప్పటికే రవితేజకు ఈ కథను వినిపించారని సమాచారం. పలు కారణాల వల్ల షూటింగ్ వరకు చేరలేదని టాక్ వుంది. గతంలో ఆయన తెరకెక్కించిన సైరా నరసింహారెడ్డి, ఏజెంట్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో సరైన కథ కోసం సురేంద్ర రెడ్డి ప్లాన్ చేస్తుండగా వక్కంతం వంశీ చెప్పిన కథతో పవన్ వద్దకు వెళ్లడంతో ఆయన ఓకే చేసినట్లు సమాచారం. హైదరాబాద్‌లో గన్ కల్చర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుందని తెలుస్తోంది. అయితే, ఇదే స్టోరీని రవితేజకు చెబితే నో అన్నారని టాక్ ఉంది. నిర్మాత రామ్ తాళ్లూరి గతంలో రవితేజతో నేల టికెట్టు, డిస్కో రాజా చిత్రాలను నిర్మించారు.

## అరబ్ దేశాల్లో నిషేధం, అయినా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ .. 'ధురంధర్'తో సారా అర్జున్ రేర్ ఫీట్



'ధురంధర్'ఉ ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న సినిమా. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, 'యూరి: ది సర్జికల్ స్ట్రైక్స్' ఫేమ్ ఆదిత్య ధర్ నిర్మించి తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మోస్తరు అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద గట్టి సందడి చేస్తూ దూసుకుపోతోంది. పాకిస్థాన్ తీవ్రవాదం, భారత్‌పై జరుగుతున్న కుట్రలను రియలిస్టిక్‌గా చూపించిన విధానం కారణంగా ఈ సినిమాపై అరబ్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో 'ధురంధర్' విడుదలకు నిషేధం విధించారు. సినిమాలో కీలక ఘట్టాల్లో దుబాయ్ సహా గల్ఫ్ దేశాల ప్రస్తావన ఉండటమే ఈ నిషేధానికి ప్రధాన కారణమని బాలీవుడ్ వర్గాలు, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. అయితే అరబ్ దేశాల్లో నిషేధం ఉన్నప్పటికీ, భారత్‌తో పాటు యూరప్, ఉత్తర అమెరికా మార్కెట్లలో ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఇప్పటివరకు రూ.1100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించి, ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'ధురంధర్' నిలిచింది. ఈ ఘన విజయం సినిమాలో నటించిన నటీనటులందరికీ ఊహించని స్థాయి పాపులారిటీని తెచ్చిపెట్టింది. ఇక ఈ చిత్రంతో ప్రత్యేకంగా వార్తల్లో నిలుస్తున్నది హీరోయిన్ సారా అర్జున్. రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా నటించిన సారా ఈ సినిమాతో రేర్ ఫీట్ సాధించింది. ఆరేళ్ల వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా చియాన్ విక్రమ్ నటించిన 'దైవ తిరుమగల్' (తెలుగులో 'నాన్న') చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన సారా, తొలి సినిమాతోనే అవార్డులు అందుకుంది. ఇప్పటివరకు 17 సినిమాల్లో బాలనటిగా నటించిన ఆమె, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్'లో యంగ్ నందినిగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు కేవలం 20 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా తొలి చిత్రంతో రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది సారా అర్జున్. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో హీరోయిన్‌గా వెయ్యి కోట్ల సినిమా సాధించిన నటిగా ఆమె రికార్డు సృష్టించింది. సాధారణంగా ఈ ఫీట్‌ను హీరోయిన్లు 30 ఏళ్ల వయసులో సాధిస్తే, సారా మాత్రం అది కూడా తొలి సినిమాతోనే సాధించడం విశేషంగా మారింది. సారా అర్జున్ తండ్రి కూడా నటుడే కావడం మరో విశేషం. ఆమె తండ్రి రాజ్ అర్జున్, హిందీతో పాటు తెలుగులో 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో నటించారు. నట వారసత్వంతో చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చిన సారా, ఇప్పుడు హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇక గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యుఫోరియా' చిత్రంతో 2026లో తెలుగు ప్రేక్షకులను హీరోయిన్‌గా పలకరించనుంది సారా అర్జున్.

## మళ్లీ రషీద్‌కే పగ్గాలు.. అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మనుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు. ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మనుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు. మెగా టోర్నీ గ్రూప్ దశలో ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌ను రషీద్ సేన ఢీకొట్టనుంది.

అఫ్గనిస్థాన్ టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : రషీద్ ఖాన్(కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సెదీకుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, మొహమ్మద్ ఇషాక్, షహీదుల్లా కమల్, మొహమ్మద్ నబీ, గుల్బదిన్ నబీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, డార్విష్ రసూలి. ఇబ్రహీం జర్దానీ.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

ధర్మఘంట

# బాలెంల గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి

## నూతన సంవత్సరం బాలెంలలో స్వచ్ఛ భారత్ ఏర్పాటు చేయడం అభినందనీయం

### తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ధర్మఘంట, జనవరి 01, సూర్యాపేట



బాలెంల గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బాలెంల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో సర్పంచ్ గాలి మమత నగేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ గా ప్రమాణం స్వీకారం చేసిన మరుక్షణమే గాలి మమత నగేష్ పారిశుధ్యం, స్వచ్ఛత, వీధిలైట్ల ఏర్పాట్లపైనే నా తొలి సంతకం చేస్తున్నట్టు తెలియజేశారని, దానిలో భాగంగానే దాతల సహకారంతో నిన్న బాలెంల స్టేజ్ నుండి ప్రైమరీ స్కూల్ వరకు వీధిలైట్స్ ఏర్పాటు చేశారని అన్నారు. నూతన సంవత్సరంను పురస్కరించుకొని గ్రామంలో పారిశుధ్యం సమస్యలను రూపుమాపడానికి ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. జాతీయ స్థాయిలో బాలెంలను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని, ప్రజల్లో పారిశుధ్యం, స్వచ్ఛత అంశాలపై అవగాహన కల్పించి, వీధి వీధికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయించడానికి, అలాగే కోతుల సమస్యలను లేకుండా చేయడానికి కృషి చేస్తామని చెప్పారు. పాఠశాలలో 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులను పటేల్ శ్రీధర్ రెడ్డి స్వంత నిధుల నుండి స్వచ్ఛందంగా భరిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, సర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ శ్రీధర్ రెడ్డి, బాలెంల గ్రామ కార్యదర్శి రాజు, డా. రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, షఫీ అలీ, భైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, యాట ఉపేందర్, మారపల్లి ప్రభాకర్, పటేల్ నర్సింహా రెడ్డి, గాలి నగేష్, మామిడి జంపయ్య, మామిడి తిరుమలయ్య, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

## తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ధర్మఘంట, జనవరి 01, సూర్యాపేట:



సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పత్రికా మిత్రులు అందరికీ నమస్కారాలు తెలియజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సూర్యాపేట పట్టణ మరియు గ్రామీణ ప్రాంత ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ టూరిజం శాఖ తరపున, కాంగ్రెస్ పార్టీ పక్షాన హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి నింపాలని, ప్రతి కుటుంబం అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ నాయకులు ఒకే అంశాన్ని పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలోనూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని నెరవేర్చకుండా మోసం చేశారని గుర్తు చేశారు. ఇటీవల బీఆర్ఎస్ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంలో కృష్ణ – గోదావరి జలాల విషయంలో అన్యాయం జరుగుతుందని మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం న్యాయపోరాటం, రాజకీయ పోరాటం రెండూ చేస్తూ ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు. అలాగే, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని కలసి, కృష్ణా – గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా కోసం పదేపదే పోరాటం చేస్తున్న విషయం అందరికీ తెలిసినదేనని అన్నారు. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో కలిసి రాయలసీమను 'రత్నాలసీమ'గా మారుస్తామని చెప్పి, గోదావరి జలాలను వారికి కట్టబెట్టింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన కృష్ణా జలాల్లో పూర్తి వాటాను డిమాండ్ చేయకుండా, 295 టీఎంసీలు చాలని ఉత్తరం ఇచ్చింది మీరు కాదా? అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును సరైన ప్రణాళికతో, గ్రావిటీ ఆధారంగా నిర్మించి ఉంటే ఈరోజు తెలంగాణ మొత్తం సస్యశ్యామలంగా మారేదని, కానీ ఇంజినీరింగ్ అవతారం ఎత్తి లక్ష కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడి ప్రాజెక్టును నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు.

లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కాళేశ్వరం ద్వారా ఈరోజు ఏ ప్రాంతానికైనా సరిగా నీళ్లు అందుతున్నాయా అని ప్రశ్నించారు. సూర్యాపేటకు కాళేశ్వరం నీళ్లు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు చెప్పడం అబద్ధమని, ఆ నీళ్లు కాళేశ్వరం ద్వారా కాదు, శ్రీరామ్ సాగర్ పోచంపాడు ద్వారా వస్తున్నాయని ఇంజినీర్లు, మేధావులు స్పష్టంగా ప్రకటించారని గుర్తు చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిన పరిస్థితుల్లోనూ, కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీరామ్ సాగర్ ద్వారా పోచంపాడు మీదుగా నీళ్లు తెచ్చి ఈ ప్రాంతానికి అందించిందని, దాని ఫలితంగా తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా వరి ధాన్యం పండించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ రాష్ట్ర సంపద ప్రజల సంపద అని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం నదీ జలాల పేరుతో ప్రజల సంపదను లూటీ చేసిందని ఆరోపించారు. ఆనాడు దావత్‌లకు వెళ్లి, చాపల కూర తిని, రాయలసీమను రత్నాలసీమగా మారుస్తానని చెప్పిన వ్యక్తే ఈరోజు నదీ జలాలపై నీతులు చెబుతున్నారని విమర్శించారు. ఎనిమిది నుంచి తొమ్మిది నెలలు ఫామ్ హౌస్‌లోనే ఉండి, పార్టీకి భవిష్యత్తు లేదని తెలిసిన తర్వాత బయటికి వచ్చి మాటలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయానికి మించిన అన్యాయం తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేశారని కూడా రేవంత్ రెడ్డి చెప్పారని తెలిపారు. అసెంబ్లీలో ఆధారాలతో చర్చకు రావాలంటే పారిపోయారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా అసెంబ్లీకి రావడం లేదని మండిపడ్డారు. నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు. మీ పాలనలో తెలంగాణకు నదీ జలాల విషయంలో అన్యాయం జరగలేదని నిరూపించగలిగితే అసెంబ్లీకి వచ్చి చర్చకు సిద్ధంగా ఉండాలని, లేకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# పెద్దదేవులపల్లి పునీత అన్నమ్మ వారి ఆర్సీఎం చర్చిలో గ్రామ నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానం



నూతన సంవత్సరం – 2026 సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన పెద్ద దేవులపల్లి గ్రామము త్రిపురారం మండలం నాగార్జునసాగర్, నియోజకవర్గం నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న గ్రామ సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ తిరిగి మహేష్ వార్డ్ మెంబర్స్ వేణు కలుముల మహేష్ దైదరవిలకు పెద్దదేవులపల్లి గ్రామ పూనీత అన్నమ్మ వారి రోమన్ క్యాథలిక్ దేవాలయం నందు ప్రార్థనలతో కేక్ కట్ చేసి, శాలువాలతో గ్రామ ప్రజలు మరియు చర్చి సంఘ పెద్దలు కలిసి ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. దేవాలయ ఫాదర్ మరియన్న చర్చి పంతులు రవి, సంఘ పెద్దలు గడ్డం రాయప్ప, గడ్డం కిరీటమ్మ ఆల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరోస్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సొసైటీ ప్రధాన కార్యదర్శి కొల్లి మురళి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లి దుర్గయ్య టీచర్ గతంలో జిల్లా ప్రాదేశిక సభ్యులుగా పోటీ చేసిన కొల్లి రవి. తాళ్లపల్లి అంతయ్య యానక వెంకయ్య యానక మల్లయ్య మహేశ్వరం చంద్రయ్య తాళ్లపల్లి మాణిక్యమ్మ యానక దుర్గయ్య కొల్లి రమ్య కరుణాకర్ కొల్లి భాగ్యమ్మ గొట్టిముక్కుల వెంకటయ్య కలుమూల వెంకన్న కొల్లి సోమమ్మ యానక రామచంద్రం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎస్ టీ యూ ఉద్యోగస్తుల నూతన క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్





ధర్మఘంట, జనవరి 01 సూర్యాపేట

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్ టీ యూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తేజాసు నందలాల్ పవర్ గౌరవప్రదంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే.అశోక్ ఎస్ టి యు ఉద్యోగస్తులు ఉత్సాహభరితంగా పాల్గొనటం జరిగింది. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పాలూరు అంజయ్య, కార్యవర్గ సభ్యులు తదితర సీనియర్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్ టి యు ఉద్యోగస్తుల సేవలను గుర్తించడం రాష్ట్ర ప్రభుత్వ విధానంలో ముఖ్యమని, క్యాలెండర్ మరియు డైరీ ద్వారా ఉద్యోగస్తులకు ప్రేరణ కలిగించవచ్చని, వారి సామాజిక, ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రామిశెట్టి శ్రీనివాస్, సింగరికొండ ఉపేందర్, మీసాల వెంకటరమణ, బి. చందులాల్, కంచుగంటి వెంకటేశ్వర్లు, ఏం. సుధాకర్ రెడ్డి, జి. కృష్ణారెడ్డి, యలగొండ శ్రీనివాస్, కర్నె వెంకటేశ్వర్లు, చేకూరి నరసింహారావు, రూప్ల నాయక్, కే విజయ సారథి, టి వెంకటేశ్వర్లు, వి చంద్రశేఖర్, టీ లోకేష్, సాదే సురేష్, పెండెం రాంబాబు, సత్తూరి బిక్షం, అనంతరామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్



ధర్మఘంట, జనవరి 01, సూర్యాపేట

గురువారం నాడు సూర్యాపేట పట్టణంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య కార్యకర్తలు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, తమ హక్కుల సాధన కోసం చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో రాజకీయ అవగాహన పెంపొందించుకుని ఐక్యంగా పోరాడినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొంటూ, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. బీసీల హక్కుల కోసం సామాజికంగా, ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభ నాగరాజు, మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, కోల కర్ణాకర్, లింగాల సైదులు, జానకి రాములు, మల్లేష్, వర్రె కవిత, మీర్ పర్వీన్, బాల్మీకి, దీపమాల, సంజన, బొమ్మగాని సైదులు, కుంభం వెంకన్న యాదవ్, వాళ్లలా వెంకట్ యాదవ్, చింతకాయల జానయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, కలగాని వెంకన్న, ఎండీ.హుస్సేన్ తదితరులు ఈ సమయంలో పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ గోలి శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో చెరువుగట్టు దేవాలయం వద్ద ఆహ్లాదంగా నూతన సంవత్సర వేడుకలు



ధర్మఘంట, జనవరి 01, నల్లగొండ:

నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు దేవాలయం దగ్గర నేడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ గోలి శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఆహ్లాదంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ గోలి శ్రావణి రెడ్డి నూతన సంవత్సర వేడుక కేక్ కట్ చేసి, వృద్ధులకు చీరలు, బిస్కెట్లు, పండ్లు, పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజల జీవితాలలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు, శాంతి, సంవృద్దులతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతరం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, మహిళా ప్రయోజనాలే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల హామీలను అమలు చేస్తూ, ప్రజలతో కీర్తింప బడుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026**

ధర్మఘంట, జనవరి 01, హైదరాబాద్:



మహిళాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా కొత్త ఆశలు, కొత్త ఆశయాలతో ప్రారంభమయ్యే ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షతలు నింపాలని హృదయపూర్వకంగా కోరుకున్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలగిపోవాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని, రైతులు, కార్మికులు, మహిళలు అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దదేవులపల్లి పునీత అన్నమ్మ వారి ఆర్సీఎం - చర్చిలో గ్రామ నూతన ప్రజా ప్రతినిధులకు సన్మానం

**నూతన సంవత్సరం - 2026 సందర్భంగా**

ధర్మఘంట, జనవరి 01, మిర్యాలగూడ:

నూతనంగా ఎన్నుకోబడిన పెద్ద దేవులపల్లి గ్రామము త్రిపురారం మండలం నాగార్జునసాగర్, నియోజకవర్గం నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న గ్రామ సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ తిరిగి మహేష్ వార్డ్వార్డ్ మెంబర్స్ వేణు కలుముల మహేష్, దైద రవి లకు పెద్దదేవులపల్లి గ్రామ పూనీత అన్నమ్మ వారి రోమన్ క్యాథలిక్ దేవాలయం నందు ప్రార్థనలతో కేక్ కట్ చేసి, శాలువాలతో గ్రామ ప్రజలు మరియు చర్చి సంఘ పెద్దలు కలిసి ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానిచ్చారు. దేవాలయ ఫాదర్ మరియన్న చర్చి పంతులు రవి, సంఘ పెద్దలు గడ్డం రాయప్ప, గడ్డం కిరీటమ్మ, ఆల్ ఇండియన్ మ్యారేజ్ బ్యూరోస్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సొసైటీ ప్రధాన కార్యదర్శి కొల్లి మురళి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొల్లి దుర్గయ్య టీచర్ గతంలో జిల్లా ప్రాదేశిక సభ్యులుగా పోటీ చేసిన కొల్లి రవి. తాళ్లపల్లి అంతయ్య యానక వెంకయ్య యానక మల్లయ్య మహేశ్వరం చంద్రయ్య తాళ్లపల్లి మాణిక్యమ్మ యానక దుర్గయ్య కొల్లి రమ్య కరుణాకర్ కొల్లి భాగ్యమ్మ గొట్టిముక్కుల వెంకటయ్య కలుమూల వెంకన్న కొల్లి సోమమ్మ యానక రామచంద్రం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# త్వరలో కొత్త బాస్?

హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను పునర్ వ్యవస్థీకరించడంతో రాజధానిలో శాంతి భద్రతలను కాపాడటం, పోలీసింగ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చడం, సమర్థమైన పర్యవేక్షణ అనివార్యమైన నేపథ్యంలో గ్రేటర్ పోలీసు విభాగాన్ని కూడా పునర్విభజించారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్లు ఉండగా.. కొత్తగా ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు. సైబరాబాద్, రాచకొండలోని పలు శాంతి భద్రతలు, ట్రాఫిక్ జోన్లను వేరు చేసి.. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌కు బదలాయించారు. దీంతో ప్రస్తుతం ఈ కొత్త కమిషనరేట్ పరిధిలో శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం లా అండ్ ఆర్డర్ జోన్ల పరిధిలోని 22 ఠాణాలు, మాదాపూర్, ఎల్బీనగర్ ట్రాఫిక్ జోన్ల పరిధిలోని నాలుగు పీఎస్‌లతో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ స్వరూపం ఉంటుంది. ప్రస్తుతం రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తాత్కాలిక కాలం పాటు ఇక్కడి నుంచే కమిషనరేట్ కార్యకలాపాలు సాగించనుంది. త్వరలోనే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పరిధిలో కమిషనరేట్‌కు స్థలం కేటాయించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే 30 40 ఎకరాల స్థలం కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

**కొత్త కమిషనరేట్ ఎందుకంటే?**

ఔటర్ రింగ్ రోడ్ వరకూ జీహెచ్ఎంసీ విస్తరణ తర్వాత గ్రేటర్ పరిధి పెరిగిపోయింది. దీనికి తోడు ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరం అవసరమని భావించింది. ఈ నేపథ్యంలో శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారి మధ్యలో ముచ్చర్ల ప్రాంతంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించింది. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులకు పలు బహుళ జాతి సంస్థలతో ఒప్పందం చేసుకుంది. దీంతో అంతర్జాతీయ పెట్టుబడులు, కంపెనీలకు శాంతిభద్రతలు, పెట్టుబడులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతో కొత్తగా ఫ్యూచర్ సిటీ పరిధి వరకు పోలీసు కమిషనరేట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే సైబరాబాద్, రాచకొండలోని పలు ప్రాంతాలను వేరు చేసి కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు.

**34 నెలల్లో కొత్త సీపీ..**

ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్‌కు తొలి కమిషనర్‌గా జి.స్యుదీర్‌బాబును నియమించింది. ఇప్పటివరకు రాచకొండ కమిషనర్‌గా ఉన్న ఈయన ప్రభుత్వ పెద్దలకు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన భారత్ ఫ్యూచర్ సిటీకి పోలీసు బాస్‌గా నియమించారనే ప్రచారం జరుగుతోంది. మరో 34 నెలల్లో సుధీర్ బాబు పదవీకాలం ముగియనుంది. దీంతో ఫ్యూచర్ సిటీకి కొత్త పోలీసు బాస్ నియామకం అనివార్యం. ఒకవేళ రిటైర్మెంట్ తర్వాత కూడా స్యుదీర్ బాబునే కమిషనర్‌గా కొనసాగిస్తే.. పదవీ విరమణ తర్వాత కూడా పోలీసు కమిషనర్‌గా కొనసాగిన తొలి కమిషనర్‌గా సుధీర్ బాబు రికార్డ్ సృష్టించినట్లవుతుందనే ప్రచారం జరుగుతోంది.

**ఠాణాలివీ**

జోన్లు (3): శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం

డివిజన్లు (6): శంషాబాద్, షాద్‌నగర్, చేవెళ్ల, నార్సింగి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం

ఠాణాలు (22): కొత్తూరు, నందిగామ, ఆమన్‌గల్, తలకొండపల్లి, కడ్తాల్, శంషాబాద్/పెద్దషాపూర్, షాద్‌నగర్ టౌన్, కేశంపేట, కొందుర్గ్, చౌదరిగూడెం, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్, మోకిల, శంకర్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ, కందుకూరు, మహేశ్వరం, మాడ్గుల

త్వరలోనే కొత్త ట్రాఫిక్ ఠాణాలు..

ప్రస్తుతానికి మాదాపూర్ ట్రాఫిక్ జోన్ నుంచి షాద్‌నగర్, చేవెళ్ల పీఎస్‌లను, ఎల్బీనగర్ ట్రాఫిక్ జోన్ నుంచి ఇబ్రహీంపట్నం, మహేశ్వరం పీఎస్‌లను వేరు చేసి మొత్తం నాలుగు ఠాణాలతో ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. అయితే త్వరలోనే కందుకూరు, కడ్తాల్, మాడ్గుల, ఆమన్‌గల్ వంటి పలు ట్రాఫిక్ పీఎస్‌లను కూడా ఏర్పాటు చేయనున్నారు.

# నదిలో విషపదార్థాలు, రసాయనాలు

నల్గొండ

తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో సాగు,వేలాది గ్రామాలకు తాగునీటిని కృష్ణా నది అందిస్తోంది.అంటే ఏకంగా రెండు రాష్ట్రాల ప్రజలకు జీవనాధారం కృష్ణానది. అలాంటి కృష్ణమ్మ జలాలు రోజురోజుకూ కాలుష్యనీరుగా మారుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని యథేచ్ఛ గా వదిలేయడం, రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా పారిశ్రామిక వ్యర్థాలు రసాయనాలు కలపడంతో కృష్ణా జలాలను నేరుగా తాగడానికి సందేహ పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొద్ది రోజులుగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో 7 మండలాలు,113 గ్రామాలకు తాగునీరు నిలిచిపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.తక్షణమే కృష్ణా నదీ పరిరక్షణ, ప్రక్షాళన, కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళుతున్నారు అని స్థానికులు ఆందోళన చేస్తున్నారు. దీనిని గమనించిన మట్టపల్లి ప్రజలు,దేవాలయ సిబ్బంది, ఆలయ ధర్మకర్తలకు విషయం చెప్పడంతో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు సోషల్ మీడియా వైరల్ కావడంతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలుషిత నీటి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.హుటాహుటిన ఇరిగేషన్ శాఖ కోదాడ డివిజన్ ఎస్ఈ నాగభూషన్ కృష్ణ మట్టపల్లిలోని నదిని,నదిలోని నీటిని అధికారులతో పరిశీలించి నీటి శాంపిల్స్ సేకరించారు.అదే విధంగా నదిలో కలుషితమైన రసాయనాలను తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారునదిలోని నీటిని ఇతర అవసరాలకు వాడుతున్నామని, ప్రస్తుతం మంచి నీటి కోసం బోరు నీటినే వాడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. దీంతో బోరు నీరు కూడా కలుషితమయ్యేలా ఉన్నదని,తద్వారా చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చేపలు పట్టేం దుకు వెళితే నదిలో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానిక జాలర్లు చెప్పారు.కృష్ణానది కలుషితమవుతోన్న సమయంలో డ. జలాల పరిరక్షణ, ప్రక్షాళన కోసం తక్షణమే ఇరు రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని మట్టపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో సరైన మురుగు శుద్ధి కేంద్రాలు లేకపోవడం ఉన్నవి కూడా నిండిపోవడంతో పరిశ్రమల వ్యర్థాలను వైజాగ్ వరకు తీసుకెళ్లి సముద్రంలో కలపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇది ఖర్చుతో కూడుకొని ఉండటంతో పరిశ్రమల అధికారులు మార్గమధ్యలోనే ప్రైవేటు వ్యక్తుల ద్వారా నదీ జలాల్లో కలిపేస్తున్నారనిడ ఫలితంగా కృష్ణానది కాలుష్య నదిగా మారుతోందని తెలిపారు. దీనిపై అధికారులు దృష్టి సారించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవల్సి ఉంటుందని పర్యావరణ ప్రేమికులతో పాటు స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.రెండు తెలుగు రాష్ట్రాలకు సాగునీరు తాగునీరు అందిస్తున్న కృష్ణమ్మ నీటిని కలుషితం చేయడం అత్యంత విషాదకరం. సూర్యాపేట జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రెండో యాదగిరిగుట్టగా పేరుపొందిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళు తున్నారు అని స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్ సార్ కఠిన చర్యలు తీసుకుని కృష్ణమ్మ నీటిని యధావిదంగా ఉండే విధంగా చూడాలని స్వామి వారి భక్తులుగా వేడుకుంటున్నాము.

# హైదరాబాద్ లో మరో జిల్లా..

హైదరాబాద్

రిపాలనా సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త జిల్లాను ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో జిల్లాల పునర్విభజన ప్రక్రియను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పోలీస్ కమిషనరేట్ల పరిధులకు అనుగుణంగా జిల్లాల హద్దులను మార్చడం ద్వారా ప్రజలకు, శాంతిభద్రతల నిర్వహణకు సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణలో మరో కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. రాజధాని హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజనకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న మూడు పోలీస్ కమిషనరేట్లు నాలుగుగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీగా మారిన నేపథ్యంలో జిల్లాల హద్దులను కూడా కమిషనరేట్ల పరిధితో అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 2027 జనగణన ప్రక్రియ ప్రారంభానికి ముందే అంటే వచ్చే ఏడాది జనవరి నాటికే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం 16 మండలాలున్న హైదరాబాద్ జిల్లా పరిధిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలు,అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజిగిరి జిల్లాలో కలపనున్నారు. ఇప్పటివరకు బండ్లగూడ, బహదూర్‌పుర వరకే ఉన్న జిల్లా హద్దులు, ఇకపై శంషాబాద్, రాజేంద్రనగర్ మండలాల వరకు విస్తరించనున్నాయి. అయితే ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంతవరకు ఉంటుందో, అంతవరకే హైదరాబాద్ జిల్లా కిందికి వస్తుంది.మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధికి సమానంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హద్దులను ఖరారు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో విలీనం కానున్నాయి. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా ఈ జిల్లా పరిధిలోకి వస్తాయి. అయితే, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం జీహెచ్ఎంసీ పరిధికి బయట ఉండటంతో దీనిపై నిర్ణయం ఇంకా పెండింగ్‌లో ఉంది.విస్తారమైన భూభాగం, ఐటీ కారిడార్, పరిశ్రమలతో కూడిన రంగారెడ్డి జిల్లాను రెండుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐటీ సంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలు ఉండే ప్రాంతం 'అర్బన్ జిల్లా'గా మారుతుంది. కొత్తగా ఏర్పడిన 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా మార్చనున్నారు. ఇందులో షాద్‌నగర్, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం వంటి మండలాలు ఉంటాయి.కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలు ఉండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు.షాద్ నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది.వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా 'హౌసింగ్ సెన్సస్' నిర్వహించాల్సి ఉన్నందున.. జనవరి లోపే ఈ జిల్లాల మార్పుపై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. పోలీస్ స్టేషన్ పరిధి, జిల్లా కలెక్టరేట్ పరిధి ఒకే విధంగా ఉండటం వల్ల సామాన్య ప్రజలకు, శాంతిభద్రతల నిర్వహణకు సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# మున్సిపల్స్ సందడి...

హైదరాబాద్




మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. పోలింగ్ కేంద్రాలు, వా ర్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. తదనుగుణంగా మున్సిపల్ అ ధికారులు చర్యలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రకారం పోలింగ్ కేం ద్రాల వారీగా ఓటర్లను విభజించే పనిలో ని మగ్నమయ్యారు. ముసాయిదా ఓటరు జా బితాను జనవరి ఒకటో తేదీన ప్రకటించాలనే ఈసీ ఆదేశాలకు అనుగుణంగా వ్యవ హరిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు ఎక్కువ సమయం లేకపోవడంతో వార్డుల పునర్విభజన జోలికి వెళ్లకుండా పాత వార్డుల ప్రకారమే నిర్వహించే అవకాశముంది.ఇదిలావుంటే మున్సిపల్ ఎన్నికలకు సై అంటున్న ఆశావహులు తమ ప్రయత్నాలను షురూ చే శారు. బరిలో ఉంటామని తెలిపేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడు తూ ఓటర్లను ఆకర్శించే పని లో పడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయి. సం గారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, ఆందోల్, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, కోహీర్, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీలు ఉండ గా, మెదక్ జిల్లాలో రామాయంపేట, తూ ప్రాన్, నర్సాపూర్, మెదక్ ఉన్నాయి. అలాగే సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మున్సిపాలిటీలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా ఓటర్లతో కూడిన ము సాయిదా జాబితాను ఈనెల 31న ప్రకటించాలని ఎస్ఈసీ స్పష్టం చేసిం ది. దీంతో గడువులోపు జాబితా ఎలాగైనా సిద్ధం చేసే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల సమయం నాటి ఓటర్ల జాబితాలను రెవె న్యూ అధికారుల నుంచి తెప్పించుకున్నారు. జవవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో కమిషనర్ స మావేశం, 6న జిల్లా కేంద్రాల్లో ఎన్నికల అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. మొత్తంగా అభ్యంతరాలను పరిష్క రించి 10న తుది ఓటరు జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల వివరాలు వార్డుల వారీగా ప్రకటించనున్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవడం, అధికారులు కసరత్తు ప్రారంభించ డంతో ఆశావాహులు సైతం తమ ప్రయత్నా లు షురూ చేశారు. రిజర్వేషన్లపై ఇంకా ఎ లాంటి స్పష్టత రానప్పటికీ, త్వరలో నోటిఫికేషన్ వచ్చే అవకాశ ముండటంతో పోటీకి సై అంటున్నవారు అంతర్గతంగా ప్రచారం మొదలు పెట్టారు. ఇందుకు సోషల్ మీడియాను ప్రధాన అస్త్రంగా వాడుకుంటున్నా రు. రాజకీయ పార్టీల గుర్తుల ఆధారంగా జరిగే ఎన్నికలు కావడంతో తమ పార్టీల ప్రా ధాన్యతను చాటేలా సోషల్ మీడియా ప్రచా ర పర్వం మొదలెట్టారు. ఓటర్లను ఆకర్షించేలా పోస్టులు పెడుతున్నారు. అధికార కాం గ్రెస్, విపక్ష బీఆర్ఎస్ తమతమ ప్రభు త్వా లు చేసిన, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించేలా పోస్టుల్లో పొందుపరుస్తున్నారు. నో టి ఫికేషన్ విడుదలైతే రాజకీయం మరింత వేడెక్కనుంది. అయితే ఎన్నికల నిర్వహణకు సమయం ఎక్కువగా లేకపోవడంతో వార్డు ల పునర్విభజన జరిగే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు.

ధర్మఘంట

## రోజుల్లో 3 పార్టీలు చివరకు పవార్ పార్టీ టిక్కెట్

ముంబై

మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర రాజకీయాల్లో చిత్ర విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల కోసం బీజేపీకి షాకిస్తూ శరద్ పవార్, అజిత్ పవార్ ఒక్కటి కావడం.. దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడమే లక్ష్యంగా ఓ నాయకుడు ఏకంగా 3 పార్టీలు మారారు. అయితే అది కూడా కేవలం ఎనిమిది రోజుల వ్యవధిలోనే కావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. థానే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఈ ఆసక్తికర ఉదంతం వెలుగులోకి వచ్చింది.నేరచరిత్ర కలిగిన మయూర్ షిండే అనే వ్యక్తి.. కేవలం 8 రోజుల వ్యవధిలోనే 3 రాజకీయ పార్టీల జెండాలు మార్చేశారు. డిసెంబర్ 22వ తేదీ వరకు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని షిండే శివసేన పార్టీలో ఉండేవారు. అయితే థానే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో.. డిసెంబర్ 23వ తేదీన బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర చవాన్ సమక్షంలో కమలం పార్టీలో చేరారు.సావర్కర్ నగర్ (వార్డు నంబర్ 14) నుంచి బీజేపీ తరఫున తనకు టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ భంగపాటే ఎదురైంది. బీజేపీలో మయూర్ షిండేకు నిరాశ ఎదురవడంతో.. నామినేషన్ల చివరి రోజైన డిసెంబర్ 30వ తేదీన హుటాహుటిన అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎట్టకేలకు ఎన్సీపీ తరఫున ఆయనకు అభ్యర్థిత్వం ఖరారైంది. అయితే మయూర్ షిండేపై అనేక తీవ్రమైన నేరాలు ఉండటం గమనార్హం. హత్య, హత్యాయత్నం, దోపిడీ వంటి అనేక కేసులు ఉండటంతోపాటు.. గతంలో మకోకా (ఎంసీఓసీఏ) చట్టం కింద కూడా విచారణను ఎదుర్కొన్నారు. గతంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన కీలక నేత సంజయ్ రౌత్‌ను బెదిరించిన కేసులో మయూర్ షిండే అరెస్ట్ కూడా అయ్యారు. కాగా.. థానే మున్సిపల్ కార్పొరేషన్‌లోని 131 స్థానాలకు జనవరి 15వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 40 స్థానాల్లో.. షిండే శివసేన 87 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్, అజిత్ పవార్ ఎన్సీపీ స్వతంత్రంగానే బరిలోకి దిగుతున్నాయి.

## డాన్ ఇంట నగదు... వజ్రాలే... వజ్రాలు

ఛండీఘడ్

ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని నగదు 5 కోట్ల రూపాయలకు పైగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పాటు సుమారు 8 కోట్ల రూపాయల విలువైన బంగారం, వజ్రాల నగలున్న సూట్‌కేస్, 35 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల పత్రాలు దొరికాయి. మొత్తం కలిపి సుమారు 48 కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సోదాలు మంగళవారం మొదలై బుధవారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. అక్రమంగా సంపాదించిన డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులను, కరెన్సీ నోట్లను లెక్కించే యంత్రాన్ని కూడా పిలిపించారు. రాజకీయ అండతో ఇందర్జీత్ సింగ్ యాదవ్ బెదిరించి డబ్బులు వసూలు చేశాడని, ఈ డబ్బుతోనే అక్రమాలకు పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. యాదవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతను యూఏఈకి పారిపోయి ఉంటాడని అనుమానిస్తున్నారు.హరియాణాకు చెందిన ఇందర్జీత్ సింగ్ యాదవ్ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. అతడు యూఏఈ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండేవాడు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 30న ఢిల్లీలోని సర్వప్రియా విహార్‌లో ఉన్న ఇందర్‌జిత్ సన్నిహితుడి నివాసంలో ఈడీ సోదాలు మొదలుపెట్టింది. భారీ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు గుర్తించింది."ఇందర్జీత్ సింగ్ యాదవ్ అక్రమంగా బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ప్రైవేట్ ఫైనాన్షియర్ల నుండి బలవంతంగా డబ్బులు తీసుకోవడం, ఆయుధాలతో బెదిరించడం, ఇలాంటి అక్రమ కార్యకలాపాల ద్వారా డబ్బు సంపాదించడం వంటి వాటిపై మనీ లాండరింగ్ కేసు నమోదు చేశాం" అని ఈ కేసు విచారణలో ఉన్న ఒక సీనియర్ అధికారి చెప్పారు.యాదవ్, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆయుధాల చట్టం, ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి, ఛార్జిషీట్లు కూడా దాఖలు చేశారు. ఈడీ దాడుల్లో బయటపడిన ఆస్తుల విలువ చాలా ఎక్కువగా ఉండటంతో, ఈ కేసు మరింత తీవ్రంగా మారింది. యాదవ్ అక్రమ సంపాదన వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌ను ఈడీ అధికారులు బయటపెట్టే పనిలో ఉన్నారు.

## హామీల అమల కోసం కసరత్తు

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతుంది. అయితే ఇచ్చిన హామీలు ఎంత మేరకు అమలు చేసిందన్న దానిపై కేవలం ఉప ఎన్నికల ఫలితాల ఆధారంగా చూడలేం. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి సాధారణ ఎన్నికల సమయానికి బయటపడుతుంది. రెండేళ్లలో సిక్స్ గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటున్నా ప్రజల్లో మాత్రం పెద్దగా అనుకూలత ప్రభుత్వం పట్ల లేకపోవడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే కాంగ్రెస్ మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెబుతున్నారు. తానే ముఖ్యమంత్రిని అని కూడా ప్రకటించుకున్నారు. కానీ 1995 నుంచి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, 2014 తర్వాత విభజన జరిగిన తెలంగాణలోనూ రెండుసార్లు ఒకే ప్రభుత్వం ఏర్పాటైంది. కానీ ప్రజలు ఆ ప్రాతిపదికగా ఓటు వేస్తారనుకోవడం మాత్రం అనుకోవడం ఖచ్చితంగా అత్యాశే అవుతుంది. 2028 లో తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరగాల్సిన సమయంలో 2026లోకి మరికొద్ది గంటల్లో అడుగు పెట్టబోతున్నాం. అంటే చివరి ఏడాది ఎన్నికల సంవత్సరం. ఏం చేసినా రేపటి నుంచి రెండేళ్లు మాత్రమే రేవంత్ సర్కార్ కు సమయం ఉంది. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, వారికి దూరమవ్వాలన్నా ఈ 2026 మాత్రం కీలకం అని చెప్పాలి. ఇప్పటి వరకూ అయితే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల పెద్దగా వ్యతిరేకత లేదు. లోపల ఉన్న ప్పటికీ నేతలు బయటపడటం లేదు. అయితే 2026 పార్టీ పరంగా కూడా రేవంత్ రెడ్డి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి.మరొకవైపు సంక్షేమ పథకాలను వివిధ కారణాలతో అందరికీ అందించలేకపోతున్నారు. గతంలో మాదిరిగా అవినీతి ఆరోపణలు పెద్దగా వినిపించకపోయినప్పటికీ పాలనలో అసంతృప్తి మాత్రం స్పష్టంగా కనపడుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరొకవైపు సెంటిమెంట్ తో ప్రత్యర్థులు ఎన్నికల బరిలోకి దిగే అవకాశముంది. ఈసారి బీసీల ఓటు బ్యాంకు ఏ పార్టీ గెలుపునకు అయినా కీలకంగా మారనుండటంతో 2026లో రేవంత్ సర్కార్ తీసుకునే ప్రతి నిర్ణయమూ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించక మానదు. అలాగే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో మిగిలిపోయిన వాటిని కూడా ఈ ఏడాది అమలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే పార్టీకి నష్టం చేకూరే అవకాశముంటుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద రేవంత్ సర్కార్ కు ఈ ఏడాది అనుకూలంగా ఉంటుందా? ప్రతికూలత పెరుగుతుందా? అన్నది తేలనుంది.

# అప్పు కోటి 75 లక్షలు... వడ్డీతో కలిసి 147 కోట్లు

సింగపూర్

అప్పులు తీసుకుంటే సకాలంలో చెల్లించాలి. లేకపోతే వడ్డీలు, వాటి మీద చక్రవడ్డీలు, ఫైన్లు ఇలా తడిసిమోపెడు అవుతూ ఉంటాయి. అప్పు తీర్చలేని పరిస్థితి ఉంటే.. అసలు రుణాలు తీసుకోకపోవడమే బెటర్ అంటూ ఎంతో మంది ఆర్థిక నిపుణులు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ చాలా మంది అదే ఊబిలోకి చిక్కుకుపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలా ఎంతో మంది అప్పులు తీసుకుని.. వాటిని కట్టలేక తిప్పలు పడుతూ ఉన్న ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడ్డవారు ఎంతో మంది ఉన్నారు. తాజాగా సింగపూర్‌కు చెందిన ఒక వ్యక్తి రూ.1.75 కోట్ల అప్పు తీసుకుంటే.. వడ్డీ, పెనాల్టీల కారణంగా అది ఏకంగా రూ.147 కోట్లకు చేరిన విస్తుపోయే ఉదంతం వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారాన్ని పరిశీలించిన సింగపూర్ హైకోర్టు జడ్జి ఫిలిప్ జేయరత్నం.. తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఈ ఘటన మనస్సాక్షిని కలిచివేసేది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగపూర్‌లోని ఒక లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారి వద్ద ఆ వ్యక్తి.. అప్పు తీసుకోగా.. అది అతడి జీవితాన్నే తలకిందులు చేసింది. 2010లో ఆ వ్యక్తి తన అవసరాల కోసం సుమారు రూ.1.75 కోట్ల అప్పు తీసుకున్నాడు. అందుకు నెలకు 4 శాతం (ఏడాదికి 48 శాతం) చొప్పున ఒప్పందం కుదుర్చుకున్నాడు.వాయిదా చెల్లించడం ఆలస్యమైతే నెలకు 8 శాతం అదనపు వడ్డీ, ఆలస్యంగా చెల్లిస్తే.. ప్రతీ నెలా రూ.1.75 లక్షలు ఫైన్‌గా నిర్ణయించారు. దీంతో అది కేవలం 4 ఏళ్లలోనే అంటే 2014 నాటికి ఆ అప్పు రూ.21 కోట్లకు చేరింది. 2021 నాటికి అది ఏకంగా రూ.147 కోట్లకు ఎగబాకింది. అతడు తీసుకున్న అప్పు కొండలా పేరుకుపోయి అప్పు తీర్చలేకపోయిన తరుణంలో తన సొంత ఇంటిని ఆ వడ్డీ వ్యాపారికి విక్రయించాల్సి వచ్చింది. ఆ ఇంటిని రూ.14 కోట్లకుఆ వడ్డీ వ్యాపారి సంస్థ డైరెక్టరుకే అమ్మేసినప్పటికీ అతని అప్పు తీరలేదు. ప్రస్తుతం అతను అదే ఇంట్లో తన కుటుంబంతో కలిసి నెలకు సుమారు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల అద్దె చెల్లిస్తున్నాడు.అద్దె చెల్లించలేదనే కారణంతో డైరెక్టర్ కోర్టుకు వెళ్లగా.. ఆ అప్పు పెరిగిన తీరు చూసి సింగపూర్ హైకోర్టు జడ్జి ఆశ్చర్యపోయారు. అంత తక్కువ అప్పు అంత భారీ స్థాయికి ఎలా చేరిందనే దానిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. వడ్డీ వ్యాపారి కావాలనే మోసం చేశాడా లేదా చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించారా అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. రూ.1.75 కోట్ల అప్పు కోట్లలోకి చేరడం అన్యాయమని.. ఇది సమాజ నియమాలకు విరుద్ధమని జడ్జి పేర్కొన్నారు. సింగపూర్‌లో 2015 అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారులు నెలకు 4 శాతానికి మించి వడ్డీ వసూలు చేయకూడదు. లేట్ పేమెంట్ ఫీజు నెలకు రూ.4200కు మించకూడదు. కానీ ఈ వ్యక్తి అప్పు 2010లో తీసుకోవడం వల్ల పాత నిబంధనల లొసుగులను వడ్డీ వ్యాపారి అనుకూలంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది.

# అస్త్రాలు.. శస్త్రాలు.. రెడీ

హైదరాబాద్

బహిరంగ సభ అయినా..మీడియా సమావేశం అయినా..చిట్ చాట్ అయినా..సందర్భం ఏదైనా మాజీ సీఎం కేసీఆర్ పేరు ఎత్తకుండా సీఎం రేవంత్ రెడ్డి ఉండలేరు. పోనీ కేసీఆర్ పేరు తీసుకుని వదిలేస్తారా అంటే..ఎడాపెడా మాటలు తూటాలు పేలుస్తారు. బహిరంగ సభలు, మీడియా సమావేశాల్లో కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్న మాటలకు ఇప్పటికే బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లు, కేసీఆర్ అభిమానులు హర్ట్ అవుతున్నారట.అలాంటిది కేసీఆర్ అసెంబ్లీకి వస్తే..వివిధ అంశాలపై చర్చ సందర్భంగా కేసీఆర్‌పై నోరుజారకుండా ఉంటారా.? ఇదే ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను ఆందోళనకు గురిచేస్తున్న అంశమట. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని సవాల్ విసురుతున్నారని డౌట్ పడుతున్నారట బీఆర్ఎస్ లీడర్లు. బాస్ సభకు వెళ్తే మంచిదా.? లేకపోతే ప్రెస్‌మీట్లకే పరిమితమైతే బెటరా అనే డైలమాలో ఉన్నారట కారు పార్టీ ముఖ్యనేతలు. 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు గులాబీ బాస్ హాజరవుతారన్న టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ రసవత్తరంగా జరగనుందని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు వచ్చి చర్చల్లో పాల్గొంటారన్న ప్రచారం సామాన్య జనంలో క్యూరియాసిటీని పెంచుతోంది.అయితే కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయోనన్నదానిపై గులాబీ లీడర్లు ఆందోళన చెందుతున్నారట. కేసీఆర్ గౌరవానికి సభలో భంగం వాటిల్లే ఛాన్స్ ఉందని గులాబీ పార్టీ ముఖ్యనేతలు ఆవేదన చెందుతున్నట్లు తెలంగాణ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కారు పార్టీ లీడర్ల ఆందోళనకు సీఎం రేవంత్ రెడ్డి మాట తీరే కారణమంటున్నారు.కేసీఆర్ పేరు వింటేనే సీఎం రేవంత్ రెడ్డి ఒంటికాలిపై లేస్తున్నారు. కేసీఆర్ పేరును ప్రస్తావించి మరీ విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు సీఎం. అంశం ఏదైనా కేసీఆర్ పేరును ప్రస్తావించి తీవ్రస్థాయిలో మండిపడుతూ వస్తున్నారు రేవంత్.





అయితే సీఎం అడ్డూ అదుపు లేకుండా..కేసీఆర్‌ను విమర్శిస్తే ఆయన గౌరవానికి భంగం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు కంగారు పడుతున్నారట.రేవంత్‌కు కౌంటర్ ఇచ్చేందుకు మైక్ కట్ చేయకుండా కేసీఆర్‌కు మాట్లాడే అవకాశం ఇస్తారా లేరా అన్న డౌట్ కూడా వ్యక్తం చేస్తున్నారు గులాబీ పార్టీ నేతలు. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని పదే పదే సవాల్ విసురుతున్నారని, అందుకే బాస్ సభకు వెళ్తే బావుంటుందా..వెళ్లకపోవడమే మంచిదా అన్న ఊగిసలాటలో ఉన్నారట కారు పార్టీ లీడర్లు.అయితే కేసీఆర్ సభకు హాజరుపై పూర్తిస్థాయిలో క్లారిటీ లేదు. నందినగర్ నివాసం నుంచి సార్ ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు. దీంతో సభకు వస్తారా రారా అన్నది డౌటే. కానీ సభకు హాజరైతే మాత్రం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలని డిసైడ్ అయ్యారట గులాబీ బాస్.తనను అవమానించేలా మాట్లాడినా..అధికార పక్షం నేతలు నోరు జారినా..ఎక్కడా టెమ్ట్ కావొద్దని బీఆర్ఎస్ లీడర్లకు ఇండైరెక్ట్‌గా డైరెక్షన్స్ ఇచ్చారట. ఒకవేళ కాంగ్రెస్ నేతలు స్థాయి దిగజారి..తన పరువుకు నష్టం కలిగించేలా బిహేవ్ చేస్తే ఏం చేయాలో..తనకు తెలుసు అన్నట్లుగా నేతలతో చెప్పుకొచ్చారట కేసీఆర్.సభకు రావాలంటూ సవాల్ విసిరి..వ్యక్తిగత విమర్శలు చేశారని ఎక్స్‌పోజ్ చేసి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయాలనే వ్యూహం కూడా ఉందట. అందుకే ఈ సారి పరీక్ష మనకు కాదు..అధికార పక్షానికే అంటున్నారట గులాబీ బాస్. వాళ్ల ఓపిక..తీరిక..మనమ్ మాత్రం సబ్జెక్ట్ తోనే కొడుతాం..పాయింట్ టు పాయింట్ మాట్లాడుతాం..ఎవరేంటో ప్రజలే డిసైడ్ చేస్తారు..డోంట్ వర్రీ అంటూ లీడర్లకు దిశానిర్దేశం చేశారట కేసీఆర్. సార్ సభకు వెళ్తే చర్చలు..వాగ్వాదాలు ఎలా ఉంటాయో చూడాలి మరి.

# మెదక్‌లో ఇండస్ట్రియల్ జోన్

మెదక్

మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడితో 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో 36 ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు 5,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు కీలక కేంద్రంగా మారుతోంది. ఇక్కడ దాదాపు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.కొండాపూర్ పారిశ్రామికవా డలో మొత్తం 64 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. వీటిలో ఇప్పటికే 36 పరిశ్రమలు తమ భవన నిర్మాణాలు, యంత్రాల అమరికను పూర్తి చేసుకున్నాయి. ఇవి కార్యకలాపాలు ప్రారంభిస్తే, స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తక్షణమే 5,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మిగిలిన 28 పరిశ్రమలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయని, అవి కూడా పూర్తయితే ఉపాధి సంఖ్య రెట్టింపు అవుతుందని పేర్కొన్నారుపరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకూడదని మంత్రి అధికారుల ను ఆదేశించారు. పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్తును సరఫరా చేయడంలో తలెత్తు తున్న సాంకేతిక ఇబ్బందులను నెల రోజుల్లోగా పరిష్కరిం చాలని టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కును జాతీయ రహదారితో కలిపే అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉంటేనే ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు సులభమవు తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం చూపిస్తున్న చొరవ పట్ల కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు కె. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను త్వరగా మంజూరు చేయడం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహంగా ఉన్నామని వారు తెలిపారు.హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, జాతీయ రహదారుల అనుసంధానం మెరుగ్గా ఉండటంతో మెదక్ జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే ఉన్న ఫార్మా, ఇంజనీరింగ్ రంగాలతో పాటు కొత్తగా వస్తున్న ఈ 64 పరిశ్రమలు జిల్లా ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ప్రభుత్వం కూడా 'సింగిల్ విండో' సిస్టమ్ ద్వారా పరిశ్రమలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండటంతో కొండాపూర్ ప్రాంతం త్వరలోనే అవతరించనుంది.

ధర్మఘంట

## బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**బూర్గంపహాడ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అండ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యడారి శివరామకృష్ణ మాట్లాడుతూ.. ముందుగా క్లబ్ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఈ కొత్త సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందరం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అఫ్జల్ పఠాన్ తెలంగాణ వాణి చీఫ్ బ్యూరో కేక్ కటింగ్ చేసి క్లబ్ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, వారి చేతుల మీదుగా అందరికీ స్వీటు ప్యాకెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రోజున బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మిత్రులతో కలిసి నూతన సంవత్సర వేడుకలో పాల్గొన్నందుకు ఎంతో ఆనందంగా, సంతోషంగా ఉందని తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో క్లబ్ ను వార్తాపరంగా మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా తమ అమూల్యమైన సూచనలు సలహాలను ప్రెస్ క్లబ్ మిత్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రటరీ కేసుపాక రాజు, ట్రెజరర్ ముదిగొండ రాజేష్, ఉపాధ్యక్షులు వరదాసు సాలయ్య, గౌరవ సలహాదారులు, ఆర్ వెంకట్, మదార్, శ్రీనివాసరావు, బాబాజీ, ఏకాంబరం, గంట సాయి కుమార్, కృపాకర్, వెంకన్న, శంకర్, ఆంజనేయులు, పి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పెర్ల్ స్వచంద సేవా ద్వారా ఆదివాసులకు దుప్పట్లు పంపిణీ



**లక్ష్మీదేవిపల్లి**

పెర్ల్ స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మైలారం మధ్య గుంపులో గురువారం ఆదివాసీలకు వాంకుడోత్ జగదీష్ అధ్యక్షతన 50 కుటుంబాలకు స్వెటర్స్, రగ్గులు, దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ దొడ్డ భద్రయ్య, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరామ్ నాయక్ మరియు ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ వి బి ఎం రత్నాకర్ హాజరై ఆదివాసీలకు దుప్పట్లు, స్వెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దొడ్డ భద్రయ్య మాట్లాడుతూ.. శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఒక సొసైటీని ఏర్పాటు చేసి పేద ప్రజలకు ఇంతటి ఆర్థిక సహాయం చేస్తున్నందుకు ఎన్సిసి పూర్వ విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. అనంతరం ఆదివాసులు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, కొటేష, శ్రీకాంత్, ప్రసాద్, కిరణ్, వేణు మోహన్, రామచంద్ర డిగ్రీ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై దాడులు



**ములకలపల్లి**

కోడిపందేల స్థావరాలపై గురువారం ములకలపల్లి పోలీసులు మెరుపుదాడి చేశారు. మండల పరిధిలోని పాత గుండాలపాడు పంచాయతీ చలమన్న నగర్, కమలాపురం పంచాయతీ చలమన్న నగర్ లలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు. పందెం రాయుళ్ల వద్ద నుండి 19 వేలు రూపాయల నగదుతో పాటు మూడు బైకులు, ఆరు సెల్ ఫోన్లు, పది పందెం పుంజులను స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కోడి పందాలు, పేకాట స్థావరాలు నిర్వహిస్తే చట్టప్రకారం వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కొత్త ఏడాది కొత్త వ్యూహాలు

**విజయవాడ**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కన్నూమిన్నూ కానరాలేదు. కొత్త విధానాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఎవరి సలహాయో తెలియదు కాని సోషల్ ఇంజినీరింగ్ పేరుతో ప్రధానమైన కులాలను తమ వైపునకు తిప్పుకోవాలని జగన్ ప్రయత్నించారు. అందుకే అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నామస్మరణలు చేస్తూ మిగిలిన సామాజికవర్గాలను మర్చిపోయారన్నది వైసీపీ నేతలే చేస్తున్న విమర్శ. అందుకే రాష్టరంలోని కొన్ని బలమైన సామాజికవర్గాలు పార్టీకి దూరమయ్యాయని, ఫలితంగానే పదకొండు సీట్లకు పరిమితమయ్యాయని వారు బాహాటంగా చెబుతున్నారు. లబ్దిదారుల ఎంపికతో పాటు నగదు బదిలీకి కూడా ప్రధమ ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే జగన్ పార్టీ మొన్నటి ఎన్నికల్లో విఫలమయిందంటున్నారు? వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక కుల రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నించేసింది. అన్ని కులాలను దగ్గరకు తీసుకోవాలన్న లక్ష్యంతో ప్రధాన సామాజికవర్గాలకు దూరమయింది.

# నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన చేసిన క్రైస్తవులు






**టేకులపల్లి**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టేకులపల్లి మండలంలో క్రైస్తవ ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు హాజరై క్రైస్తవ భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేకులు కట్ చేశారు. సులానగర్ ఆర్.సి.యం, సి ఎస్ ఐ ఏసిపి ,షాలేం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి గీతాలాపనలు ఆలపించి నాట్య ప్రదర్శనలు చేశారు. ఈ వేడుకలలో ఫాదర్ మార్నేని అర్లయ్య, పాస్టర్ బుంగ సుదర్శనం, పాస్టర్ గుమ్మడి గుమ్మడి రాజ్ కుమార్, బల్లెం జాన్ రాజ్ లు వాక్యోపదేశం చేసే ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో అంతోటి నాగేశ్వరరావు, కొట్టే వెంకన్న, ఉండేటి బసవయ్య, కొప్పుల ఫ్రాన్సిస్, బల్లెం సురేష్, అంతోటి రాజేష్, కర్లపూడి సంపత్, బల్లెం ప్రభాకర్, దాసు బాబు, కొత్త దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరంలో నూతన సంవత్సర వేడుకలు - లక్ష రూపాయల విరాళం అందజేత

**భద్రాచలం :** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో జనవరి 1 గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకం, నూతన వస్త్రాలు స్వర్ణ ఆభరణాలు ధరింప చేసి హారతి పాడారు. నూతన సంవత్సర సందర్భంగా బాబా ఆలయం మొత్తం ప్రత్యేక పూల అలంకరణ మరియు మధ్యాహ్నం వచ్చిన భక్తులందరికీ సుమారు 1400 మందికి భోజనం మొత్తం ఖర్చు లక్ష రూపాయలు భద్రాచలం వాస్తవ్యులు ఉంగరాల వెంకట్రావు లక్ష్మీ దంపతులు వారి కుమారుడు సాయి దీప్ పుట్టినరోజు పురస్కరించుకొని అందించారు. ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు బాబా వారిని దర్శించుకున్నారు. పూల అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు దాతను శాలువాతో సత్కరించి బాబా వారి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకలు, యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరణకు హాజరైన మాజీ జడ్పీటీసీ





**బూర్గంపహాడ్**

బూర్గంపహాడ్ మండలం, సారపాక పట్టణంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు మరియు బీపీసీ యూట్యూబ్ ఛానల్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ ఆఫ్ బూర్గంపాడు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీహరిబాబు అధ్యక్షత వహించగా, ఐటిసి భద్రాచలం యూనిట్ హెడ్ శైలేంద్ర సింగ్ ముఖ్య అతిథిగా, మాజీ జడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీపీసీ యూట్యూబ్ ఛానల్ లోగోను ఆవిష్కరించి ఛానల్ ను అధికారికంగా ప్రారంభించారు. తదుపరి కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీహరిబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూల వెంకట రమణ రెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఆవుల మహేశ్వర రెడ్డి ముఖ్య అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, సారపాక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కన్నేదారి రమేష్, సొసైటీ మాజీ చైర్మన్ బిక్కసాని శీను, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరి వంశీ కృష్ణ, ఐటిసి గుర్తింపు సంఘం యూనియన్ నాయకుడు కనకమేడల హరిప్రసాద్, సీపీఎం పార్టీ నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు, బీజేపీ పార్టీ నాయకుడు ఏనుగుల వెంకట రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త జలగం చంద్రశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టిఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.